
ప్రజాశక్తి
బుధవారం 8 మే 2024
8 పేజీలు


తిరుపతి


చిత్తూరు

ఆధ్యాత్మిక కేంద్రంగానే తిరుపతి

- టిటిడి నిధులతో నగరాభివృద్ధి
- రెండో మంగళవారం 'స్థానికులకు'శ్రీవారి దర్శనం
- బహిరంగసభలో చంద్రబాబు, పవన్‌కల్యాణ్ హామీ
- కిక్కిరిసిన లీలామహల్- నాలుగుకాళ్ల మండపం రోడ్డు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, తిరుపతి (మంగళం)

'తిరుపతిని రిసార్ట్‌లా కాకుండా ఆధ్యాత్మిక క్షేత్రంగానే ఉంచుతామని, టిటిడి నిధులతో నగరాభివృద్ధి చేపడతామని, రెండో మంగళవారం స్థానికులకు శ్రీవారి దర్శనాన్ని పునరుద్ధరిస్తాం' అని పవన్ కల్యాణ్ హామీ ఇవ్వగా, 'తిరుమల పవిత్రతను మోడీ, తాను, పవన్‌కల్యాణ్ కలిసి కాపాడతాం.. రౌడీయిజాన్ని ఉక్కుపాదంతో అణచేస్తాం' అని నారా చంద్రబాబునాయుడు ఎన్నికల హామీల్లో భాగంగా ప్రకటించారు. తిరుపతిలో కూటమి రోడ్డుషో, బహిరంగసభ మంగళవారం జరిగింది. సాయంత్రం 7.45 గంటలకు లీలామహల్ సర్కిల్ వద్ద ప్రారంభమైన రోడ్డుషో దాదాపు రెండు గంటల పాటు దేవేంద్ర థియేటర్, తిరుపతి కార్పొరేషన్ కార్యాలయం మీదుగా నాలుగుకాళ్ల మండపం వరకూ సాగింది. కొన్నిచోట్ల అభిమానులు శిథిలావస్థలో ఉన్న భవనాలపైకి ఎక్కి మరీ చూడటం కనిపించింది. సభాస్థలి వద్దకు 9.35కు వచ్చిన నారా చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్ సమయం అయిపోతుండడంతో టైం చూసుకుంటూ మాట్లాడటం కనిపించింది. చంద్రబాబు 'ఏం తమ్ముళ్లు... ఉషారుగా ఉన్నారా? వెంకటేశ్వర స్వామి పవిత్రతను కాపాడటానికి సిద్ధంగా ఉన్నారా' అంటూ పలకరించారు. నిన్న పవన్‌కల్యాణ్ నెల్లూరులో తన జ్ఞాపకాలను నెమరవేసుకున్నారని, ప్రస్తుతం తాను తిరుపతిలో గడిపిన జీవితాన్ని గుర్తు చేస్తున్నానని చెప్పారు. ఇక్కడే పుట్టి, ఇక్కడే పెరిగి, ఇక్కడే చదువుకుని, ఇక్కడే తన రాజకీయ జీవితం ప్రారంభమై జాతీయస్థాయి నాయకున్ని చేసింది తిరుపతేనని

2లో


నాయకులు, కార్యకర్తలకు అభివాదం చేస్తున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్



పేదల నివాస ప్రాంతాలు బాగుంటేనే అభివృద్ధి

సిపిఐ అభ్యర్థి పి. మురళిని గెలిపించండి

హరినాథరెడ్డి ఇంటింటా ప్రచారం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: తిరుపతి అభివృద్ధి కోసం 'ఇండియా' కూటమి తరపున సీపీఐ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పి.మురళిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథరెడ్డి విజ్ఞప్తి చేశారు. తిరుపతి నగర పరిధిలోని ఇందిరానగర్, బాలాజీ కాలనీ, నెహ్రూనగర్, ఐఎస్ మహల్ రోడ్ తదితర ప్రాంతాల్లో మంగళవారం సీపీఐ నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకోవడంతో పాటు సీపీఐ అభ్యర్థి మురళిని ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథరెడ్డి మాట్లాడుతూ... ఇండియా కూటమి తరపున పోటీ చేస్తున్న మురళిని గెలిపించి తిరుపతి అభివద్ధికి దోహదపడాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. తిరుపతిలో ఇందిరానగర్ కమ్యూనిస్టు పార్టీ కషితో నిర్మాణం జరిగిందన్నారు. ఒకపుడు ఇందిరానగర్ ప్రాంతం నుంచి కమ్యూనిస్టు పార్టీ తరపున బాలాజీ అనే నేత కౌన్సిలరుగా విజయం సాధించారని హరినాథరెడ్డి గుర్తు చేశారు. బాలాజీ కౌన్సిలరుగా ఉన్నపుడే ఇందిరానగర్ ప్రాంతంలో సిమెంటు రోడ్లు, మురుగు కాలువలు నిర్మించారన్నారు. ఆ తరువాత పాలకులు ఈ ప్రాంతం గురించి పట్టించుకోవడం మానేశారన్నారు. నేడు వీధుల్లో ఎక్కడ చూసినా మురుగు నీరు దొర్లుతోందన్నారు. సిమెంటు రోడ్లు దెబ్బతిన్నాయన్నారు. తిరుపతి స్మార్ట్ సిటీ అని చెబుతున్న నేతలు... ఇందిరానగర్ కు వచ్చి చూస్తే అభివద్ధి ఎలా ఉందో అర్థమవుతుందని హరినాథరెడ్డి సూచించారు. ప్రధాన రహదారుల్లో ఆకర్షణీయమైన బొమ్మలు వేసి ఇదే అభివద్ధి అంటే ఎలా అని ఆయన ప్రశ్నించారు. పేదలు నివసించే ప్రాంతాల్లో అన్ని మౌళిక వసతులు కల్పించినపుడే నిజమైన అభివద్ధి అని హరినాథరెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్, చిన్నం పెంచలయ్య, రాధాక్రిష్ణ, ప్రభాకర్, శశి, చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు పాల్గొన్నారు.


ఇందిరానగర్‌లో సిపిఐ ప్రచారం

ఓ(పో)టెత్తిన ఉద్యోగులు

- 90 శాతంపైనే పోస్టల్ బ్యాలెట్ నమోదు
- ఎంప్లాయిస్‌కూ ప్రలోభాలు
- చాలా చోట్ల తిరస్కరించిన వైనం
- మ్యానిఫెస్టోల్లో 'ఒపిఎస్'ఊసేలేదు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

'సిపిఎస్ వద్దు... ఒపిఎస్ కావాలి', న్యాయమైన పిఆర్‌సి ఇవ్వాలి, ఉద్యోగుల హక్కులను పరిరక్షించాలని వైఎస్‌ఆర్ ప్రభుత్వ హయాంలో పెద్దఎత్తున ఉద్యోగ ఉపాధ్యాయులు ఆందోళన చేశారు. ప్రభుత్వ నిర్బంధాలను ఎదుర్కొని పోరాటాలు చేశారు. ప్రతిపక్ష పార్టీ సైతం తాము అధికారంలోకి వస్తే ఉద్యోగులకు సిపిఎస్ పైన గ్యారంటీ ఇవ్వలేదు. పిఆర్‌సిపైనా స్పష్టత లేదు. బిజెపితో టిడిపి, జనసేన పొత్తు వల్ల ఈ రెండింటిపైనా వాళ్ల మ్యానిఫెస్టోలో ఏమాత్రం పేర్కొనలేదు. అధికార, ప్రతిపక్షాల ఎన్నికల మ్యానిఫెస్టోలను పరిశీలిస్తే ఉద్యోగ ఉపాధ్యాయుల ఊసేలేదు. గత ఐదేళ్లుగా ప్రధానంగా ఉద్యోగ ఉపాధ్యాయుల పైన అధికార పార్టీ ఉక్కుపాదం


2లో


చిత్తూరులో పోస్టల్ బ్యాలెట్‌కు ఆదివారం పోటెత్తిన ఉద్యోగులు

26మంది పిఒ, ఎపిఒలకు షోకాజ్ నోటీసులు

ప్రజాశక్తి -తిరుపతి బ్యూరో

సార్వత్రిక ఎన్నికలు 2024లో భాగంగా ఎన్నికల అధికారులు పిఒ,, ఎపీఓ లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి గైర్హాజరైన 26 మందికి జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పిఓ, ఎపీఓ లకు రెండు విడతల శిక్షణ తరగతులు జరిగాయి. అందులో మొదటి విడత వారు పని చేస్తున్న అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా, రెండో విడత వారికి ఎన్నికల విధులు నిర్వర్తించ వలసిన నియోజక వర్గాల వారీగా శిక్షణ తరగతులు నిర్వహించారు. రెండవ విడత శిక్షణ తరగతుల్లో మొత్తం 4524 మంది పిఒ, ఎపిఒలకు శిక్షణకు రావాలని ఆదేశాలు జారీ చేశారు. అందులో 4498 మంది హాజరయ్యారు. 26 మంది ఏ విధమైన కారణం చూపకుండా శిక్షణకు గైర్హాజరు అయ్యారు. ఈ 26 మంది నుండి రాత పూర్వక సంజాయిషీ కొరకు అండర్ సెక్షన్ 134ఆర్‌పి యాక్ట్ ప్రకారము షోకాజ్ నోటీసులు జారీ చేశారు. మూడు రోజుల్లో వారి నుండి సంతప్తికరమైన సమాధానం రాకపోయిన యెడల ఎన్నికల విధుల నిర్వహణలోఅలసత్వం ప్రదర్శించినందు వలన ఎన్నికల నియమావళి ప్రకారము తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.


అల్లూరికి నివాళి అర్పిస్తూ..

త్యాగశీలి అల్లూరి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: అల్లూరి సీతారామరాజు వర్ధంతి పురస్కరించుకుని వేమన విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అల్లూరి చిత్రపటానికి డాక్టర్ బాలాజీ పూలమాల వేసి నివాళి అర్పించారు. నిర్వాహకులు మల్లారపు నాగార్జున మాట్లాడుతూ బ్రిటీష్ పాలకుల తుపాకీ తూటాలకు ఎదురొడ్డి నిలిచి దేశం కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన త్యాగశీలి అల్లూరి అని కొనియాడారు. తాను మరణిస్తే వేలాది అల్లూరి సీతారామరాజులు పుడతారని బ్రిటీష్ వారి గుండెల్లో గుబులు పుట్టాంచాడన్నారు. అల్లూరి సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రత్యేక అధ్యాయం అన్నారు. సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం వస్తుందని నమ్మి, దానికొరకే తన ప్రాణాలను అర్పించిన యోధుడన్నారు. 27 ఏళ్ల వయస్సులోనే అనుచరగణంతో బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు రఫీ, కెఆర్‌ఎస్ మణ్యం, జ్ఞానప్రసూన, రేవతి, మోహన్‌నాయుడు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

ఓ(పో)టెత్తిన ఉద్యోగులు

మోపిందన్న ప్రచారం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా గత ఎన్నికల్లో లక్షా 80వేల మంది పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకుంటే ఈసారి 4 లక్షల 60వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వంపైన వ్యతిరేకత, లేక ఎన్నికల కమిషన్ మెమో ఇస్తుందన్న భయమో తెలియదు. ఈసారి పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోవడమే కాదు, దాదాపు నాలుగైదు గంటల పాటు క్యూలైన్లలో వేచి ఉండి పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారు. తిరుపతి జిల్లాలో 14,600 మంది ఎన్నికల విధులకు హాజరుకానున్నారు. వీరంతా పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఫామ్ (12)తో పాటు ప్రభుత్వ ఐడి, డ్యూటీ చార్ట్, ఓటర్‌కార్డుతో పోస్టల్ బ్యాలెట్ పొందారు. ఈనెల ఐదో తేదీ పోస్టల్ బ్యాలెట్ ప్రారంభమయ్యింది. నియోజకవర్గాల్లోని ఫెసిలిటీ సెంటర్లలో ఓటు వేశారు. మంగళవారం సాయంత్రానికి 90 శాతం పోలింగ్ పూర్తయ్యింది. బుధవారమూ కొనసాగనున్నట్లు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

ఫెసిలిటీ కేంద్రాల వద్దే ప్రలోభాలు

నియోజకవర్గాల్లోని ఫెసిలిటీ కేంద్రాల వద్దే కూటమి, వైసిపి పార్టీల అభ్యర్థులు ప్రచారంతో పాటు ప్రలోభాలకు తెరదీశారు. చాలాచోట్ల ఓటుకు మూడువేలు ఇచ్చారని తెలుస్తుంది. కొన్నిచోట్ల సెల్‌ఫోన్లు, హాట్‌బాక్సులు, ముక్కు పుడకలు ఇచ్చారని సమాచారం. ఎక్కువచోట్ల ఉద్యోగ ఉపాధ్యాయులు ప్రలోభాలను తిరస్కరించారు. దాదాపు 90శాతం మంది ప్రలోభాలకు లొంగకుండా ఓటింగ్ చైతన్యంతోనే ఓట్లేసినట్లుగా చర్చ నడుస్తోంది. ఏదిఏమైనా ఎక్కువశాతం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నమోదు కావడంతో ప్రతిపక్ష పార్టీలు మాత్రం ఈ ఓట్లన్నీ అధికారపార్టీపైన వ్యతిరేకత వల్లేనని ప్రచారం చేసుకోవడం గమనార్హం.

ఆధ్యాత్మిక కేంద్రంగానే తిరుపతి

అన్నారు. అలాంటి తిరుపతిలో దొంగలు పడ్డారని, వారిని తరిమేయాలన్నారు. మళ్లీ తాను సేవ చేయడానికి వెంకటేశ్వర స్వామి తనకు పునర్జన్మ ఇచ్చారన్నారు. తిరుపతిలో ఎన్టీ రామారావు, కొణిదెల చిరంజీవి పోటీ చేశారని, ప్రస్తుతం పవన్‌కల్యాణ్ సెంటిమెంట్‌తో అడిగితే తిరుపతిని కాదనలేకపోయానన్నారు. తిరుపతిలో గంజాయి మత్తు ఊగుతోందని, వాటాలు వైసిపి నాయకులకు అందుతున్నాయని న్నారు. ప్రతి అభివృద్ధి పనిలోనూ 10-15శాతం కమీషన్ తండ్రీకొడుకులకు ఇవ్వాల్సిందేనన్నారు. కూటమి అధికారంలోకి రాగానే తిరుమల పవిత్రతను కాపాడటమే కాకుండా, బ్రాహ్మణ కార్పొరేషన్‌ను బలోపేతం చేస్తామన్నారు. టిటిడి మొదలు అన్ని దేవాలయాల్లోనూ బ్రాహ్మణులను ట్రస్టుబోర్డు మెంబర్లుగా వేసే బాధ్యత తమదన్నారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ 'ఏడుకొండలవారికి గోవిందా గోవిందా' అంటూ ప్రసంగం ప్రారంభించారు. తిరుపతిలో కోడిబొచ్చుపైన వ్యాపారం చేస్తున్న కరుణాకర్‌రెడ్డి, అభినయ్‌రెడ్డి కావాలా? అని సభికులను ఉద్దేశించి అన్నారు. వైసిపి హయాంలో కరోనా సమయంలో ఆక్సిజన్ లేకుండా 11 మంది చనిపోయారని, కూటమి అధికారంలోకి వస్తే విద్య, వైద్యంపైనే కాకుండా, స్థానికంగానూ టిటిడి నిధులను ఖర్చు చేసి అభివృద్ధి చేస్తామన్నారు. స్లమ్ ఏరియాల్లో డ్రైనేజి సమస్య పరిష్కరిస్తామని అన్నారు. టిటిడి ఉద్యోగులకు ఇచ్చిన ఇళ్లస్థలాల్లో జగన్ బొమ్మ వేసుకోవడం అంటే శ్రీవారిని అవమానించి నట్లేనన్నారు. వైసిపి వైఫల్యం వల్ల అమరరాజా తరలిపోయిందని, కూటమి వస్తే అమరరాజాను తిరిగి తీసుకొచ్చి ఉపాధి కల్పిస్తామన్నారు. వైసిసి పంచుతున్న డబ్బులన్నీ శ్రీవారివేనని, ఓటర్లు డబ్బులు తీసుకుని మళ్లీ శ్రీవారి హుండీకే వేయాలన్నారు. వైవి సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డిలు తిరుమలలో రిసార్ట్‌లా మార్చేశారని, ఆధ్యాత్మిక ప్రాంతంలా తీర్చిదిద్దుతామన్నారు. గతంలో ఏడుకొండలెందుకు, రెండు కొండలు చాలని వ్యాఖ్యలు చేసి ఏమయ్యిందో గుర్తుంది కదా అని అన్నారు. తిరుపతిలో గోవిందరాజస్వామి సత్రాలు రూ.200 కోట్ల ముడుపుల కోసం కొత్తవి కడుతున్నారన్నారు. తిరుమలలో చిరంజీవి ఎంఎల్‌ఏగా గెలిచినపుడు ఇళ్లు కట్టించి ఇస్తామని చెప్పామని, ఇప్పటికీ పూర్తి చేయలేదని, కూటమిని గెలిపిస్తే తిరుమల ఇళ్లకు స్లాబులు వేసి చిరంజీవి ఆశయాన్ని నెరవేరుస్తామన్నారు. వైసిపి హయాంలో వడ్డికాసులవాడి సొమ్మును అడ్డంగా దోచేశారని, కూటమిని గెలిపిస్తే ప్రజాసంక్షేమానికి ఖర్చు చేస్తామన్నారు. తిరుపతి బిజెపి ఎంపి అభ్యర్థి వరప్రసాద్‌ను, తిరుపతి జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులును, చంద్రగిరి టిడిపి అభ్యర్థి పులివర్తి నానిని గెలిపించాలన్నారు. ఈసభలో వేదికపైన సిఆర్ రాజన్, నరసింహయాదవ్, డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, సుగుణమ్మ, కిరణ్‌రాయల్, మోహన్, లక్ష్మీపతి, భానుప్రకాష్‌రెడ్డి ఉన్నారు.

గాలివాన బీభత్సం

- బొప్పాయి, మామిడి, టమోటా పంటలు నేలమట్టం
- అందుబాటులో లేని అధికారులు
- లక్షల్లో నష్టం అంటున్న రైతులు
- 12 గంటలు విద్యుత్ అంతరాయం


నేల వాలిన బొప్పాయి


గాలి దాటికి నేలకొరిగిన టమోటా పంట

ప్రజాశక్తి- సోమల: సోమల మండలంలో సోమవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన భారీవర్షం కురవడంతో మండలంలో బొప్పాయి, మామిడి, టమోటా రైతులకు తీవ్రనష్టం వాటిల్లింది. పంట నష్టం అంచనా వేయాల్సిన అధికారులు అందుబాటులో లేకపోవడంతో ఎంతమేర నష్టం వాట్లిలిందన్న సమాచారం తెలియని పరిస్థితి ఏర్పడింది. కాగా రైతుల వివరాల మేరకు కోట్ల రూపాయలలో పంటలకు నష్టం జరిగినట్టుగా చెబుతున్నారు. సోమవారం సాయంత్రం సుమారు ఎనిమిది గంటల ప్రాంతంలో భారీ ఈదురుగాలులతో ప్రారంభమై అనంతరం భారీ వర్షం కురవడంతో అనేక ప్రాంతాలలో భారీ వక్షాలు, కొబ్బరి చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. మండలంలో అధికశాతం అన్ని పంచాయతీలలో వర్షం కురవడం వల్ల రైతులకు తీవ్రనష్టం వాటిల్లింది. ఈదురు గాలులు బలంగా వీచడం వల్ల పంటపొలాల వద్ద గ్రామాలలో ఇండ్ల వద్ద ఉన్న రేకులు, ఇండ్లపై నీటి నిలువ చేసుకునే ట్యాంకులు గాలి ధాటికి ఎగిరి దూరంగా పడిపోయాయి. మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామానికి చెందిన గాలిసురేష్ అనే రైతు 17 ఎకరాలలో దాదాపు 20 నుండి 25 లక్షల రూపాయల ఖర్చు చేసి బొప్పాయి, టమోటా సాగు చేశాడు. అకాల వర్షం కారణంగా బొప్పాయి చెట్లు వేర్లతో సహా నేలకొరడంతో ఏడు నెలల పాటు పడిన కష్టం ఒక్క గాలివానతో నష్టపోవాల్సి వచ్చిందని ఆవేదనతో తెలిపాడు. అదేవిధంగా గిట్టుబాటు ధర లేకపోయినా ప్రతిఏడాది టమాటా సాగు చేస్తున్నానని, ఇదే క్రమంలో ఈ ఏడాది కూడా టమాటా సాగు చేయడం జరిగిందని, అయితే వర్షం కారణంగా టమాటా మొక్కలకు ఊతంగా నాటిన కట్టెలు నేలకు ఒరగడం వల్ల పంట నష్టపోవాల్సి వచ్చిందని ఆవేదనతో తెలిపారు.


విద్యుత్‌శాఖ ఏఈ మహేంద్ర రెడ్డి ప్రజాశక్తితో మాట్లాడుతూ సోమల సమీపంలోని ఆంజనేయ స్వామి గుడి వద్ద 33 కెవి విద్యుత్ స్తంభం బలమైన గాలి కారణంగా నేలకు ఒరగడం వల్ల విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడిందని, హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మరొక విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసి సరఫరాను పునరుద్ధరించడం జరిగిందన్నారు. అదేవిధంగా మండలంలో అనేక ప్రాంతాలలో విద్యుత్ స్తంభాలు నేలకొరవడం విద్యుత్ వైర్లపై కొమ్మలు, వక్షాలు పడడం కారణంగా విద్యుత్ అంతరాయం ఏర్పడిందని తమ సిబ్బంది పూర్తిస్థాయిలో సంఘటన స్థలాలకు చేరుకొని మరమ్మతులు చేస్తున్నారని తెలిపారు. భారీ గాలులు వర్షం వల్ల విద్యుత్ శాఖకు కూడా నష్టం వాటిని తెలిపారు. కాగా భారీ గాలుల కారణంగా మామిడి తోటలో కాయలు నేల రాలి పోయాయి. మంగళవారం ఉదయం తోటల వద్దకు వెళ్లిన రైతులు నేల రాయలిన మామిడి కాయలను చూసి చేసేది ఏమీ లేక కాయలన్నీ రాసిగా పోసి పట్టణాలకు తరలించారు. టమోటా రైతులకు మండలంలో వర్షం కారణంగా నష్టం వాటిల్లినట్టు పలువురు రైతులు తెలిపారు. వడగండ్లతో కూడిన వర్షం పడడం వల్ల బాగా ఉన్న పంటలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు తెలిపారు. రైతులకు ఇంత నష్టం జరిగి ఆవేదనతో ఉన్న అధికారులు మాత్రం పుంగనూరులో ఎన్నికల విధులలో ఉండడం వల్ల ఎంత మేర నష్టం వాటిలిందో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఏది ఏమైనా ఉద్యానవన శాఖ అధికారులు వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయి సిబ్బంది పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపి నష్టపరిహారాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

అరటి, టమోటా పంటలకు తీవ్రనష్టం

బైరెడ్డిపల్లి: మండలంలో సోమవారం రాత్రి గాలివాన బీభత్సవానికి రైతు అరటి, టమోటా పంటలు తీవ్రంగా నష్టపోయారు. మండలంలోని బైరెడ్డిపల్లి - వీకోట జాతీయ రహదారిలో గాలికి చెట్లు రోడ్డుపై పడడంతో వాహనదారులకు, ప్రయాణిలకు అంతరాయం కలిగింది. అలాగే మండలంలోని ఆలపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న నాచుకుప్పం గ్రామంలో రైతు ప్రకాష్‌రెడ్డికి చెందిన అరటి తోట, నరసింహారెడ్డికి చెందిన అరటి తోట, పలువురి టమాటా తోటలు నేలమట్టమయ్యాయి. అప్పులు చేసిన పండించిన పంట గాలీవానకు పూర్తిగా నాశనం అయ్యాయని ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్థిక సహాయం అందించాలని రైతులు కోరారు.


గాలికి విరిగిన అరటి చెట్లు

ఆదిలోనే క్యాన్సర్ అంతం



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ప్రాణాంతక క్యాన్సర్ వ్యాధిని ఆదిలోనే గుర్తించగలిగితే పూర్తిగా అంతం చేయొచ్చని టాటా ట్రస్ట్ క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్ వెంకయ్య బాబు, రాస్ ప్రాజెక్టు డైరెక్టర్ వి.నాగరాజు అన్నారు. రాష్ట్రీయ సేవా సమితి (రాస్) వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ గుత్తా మునిరత్నం మూడవ వర్ధంతిని మంగళవారం పానగల్ లోని రాస్ మహిళా వాణి కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉచిత వైద్య శిబిరం ప్రారంభించారు. పేదలకు అన్నదానం చేశారు. 41 సంవత్సరాలు నిరాటంకంగా కడుపులో ఉన్న బిడ్డ దగ్గర మొదలు, పండు ముసలి వాళ్ళ వరకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒరిస్సా ,ఢిల్లీలలో లక్షలాది పేద కుటుంబాలను కుల ,మత ప్రాంతాలకు అతీతంగా రాస్ సంస్థ సేవ చేసిందని నాగరాజు తెలిపారు. టాటా ట్రస్ట్ క్యాన్సర్ హాస్పిటల్ బందం డాక్టర్ రెడ్డి కుమారి, మెహతాజ్, మహేంద్ర క్లస్టర్ లీడర్లు పాల్గొన్నారు.

రెండో రోజూ హోమ్ ఓటింగ్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దనే ఓటు హక్కు కల్పించే ప్రక్రియ జిల్లాలో రెండవ రోజు మంగళవారం కూడా సజావుగా జరిగింది. జిల్లావ్యాప్తంగా 566 మంది హోం ఓటింగ్ దరఖాస్తు చేసుకోవడం జరిగింది. గంగాధర నెల్లూరు నియోజకవర్గం పాలసముద్రం మండలంలో వయోవృద్ధులకు రెవెన్యూ అధికారులు ఇంటివద్దకే ఓటింగ్ ప్రక్రియను నిర్వహించారు. పుంగనూరు నియోజకవర్గం సదుం మండలం కంభంవారిపల్లిలో, చెరువు ముందరపల్లిలో వృద్ధునికి, పులిచెర్ల మండలంలో వయోవృద్ధురాలికి రెవెన్యూ అధికారులు ఇంటి వద్దకే ఓటింగ్ సౌకర్యంను పోస్టల్ బ్యాలెట్ ద్వారా కల్పించారు.

మమ్మల్ని తిట్టేందుకే రోడ్డుషో : భూమన

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: తమను తిట్టేందుకే టిడిపి, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ తిరుపతికి వస్తున్నారని టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శివజ్యోతి నగర్‌లో మంగళవారం ఉదయం విలేకరులతో మాట్లాడుతూ అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలే తిరిగి తమకు అధికారాన్ని కట్టబెడతాయన్నారు. టీటీడీ ఉద్యోగస్తులకు జగనన్న తనద్వారా చేయించిన మేలు తలచుకుంటేనే సంతోషంగా ఉందన్నారు. దార్శనికుడు భూమన అభినయ్ తిరుపతిని మరింత సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాడు అనే నమ్మకం తిరుపతి ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోంది అన్నారు. అందరూ ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేసి, భూమన అభినయ్, గురుమూర్తిని గెలిపించాలని స్పష్టమైన అభిప్రాయం తో ఉన్నారన్నారు. కానీ, కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులుకు తమను తిట్టడానికే సమయం సరిపోతోందని, పవన్ కల్యాణ్‌కి ముప్పై కోట్ల రూపాయల డబ్బులిచ్చి టికెట్ తెచ్చుకున్నాడని, ఇలాంటి ఆరణి శ్రీనివాసులు తిరుపతికి ఎలా మంచి చేస్తాడని ప్రశ్నించారు. ఆరణి శ్రీనివాసులు గత కొంత కాలంగా తమను బూత్‌లు తిట్టే పనిలో ఉన్నాడని, ఇప్పుడు తన కంటే చంద్రబాబు, పవన్ కల్యాణ్ బాగా తిడతారని తిరుపతికి పిలిపిస్తున్నాడు అని విమర్శించారు. తిరుపతి ప్రజలు చాలా విజ్ఞులని, నగర అభివద్ధికి పాటుపడుతున్న వైసిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.



'సమ్మర్ క్యాంప్'ను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్ : భగత్ సింగ్ ట్యూషన్ సెంటర్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఐద్వా జిల్లా కార్యదర్శి డాక్టర్ పి సాయి లక్ష్మి పిలుపు నిచ్చారు. సుందరయ్య నగర్ కమ్యూనిటీ హాలు నందు జరుగుతున్న సమ్మర్ క్యాంపును మంగళవారం గ్రాండ్ మాస్టర్ కె.వి బాబు రావు ,మాస్టర్ బాలకష్ణ సందర్శించి క్యాంపులో టైక్వాండో నేర్చుకుంటున్న చిన్నారులకు మెలకువలు నేర్పించారు. చిన్నారులకు శారీరక మానసిక దఢత్వం ఉంటుందన్నారు. ఆడ బిడ్డ లకు రక్షణగా ఉంటుందన్నారు. ఈ సమ్మర్ క్యాంపులో చెస్, క్యారమ్స్, తెలుగు, ఇంగ్లీషు తప్పులు లేకుండా రాయడం, చదవడం ,హ్యాండ్ రైటింగ్, డాన్స్, టైక్వాండో నేర్పిస్తారు. టైక్వాండో మాస్టర్ ఆర్కే ప్రసాద్ శిక్షణ ఇస్తారు. ఈ సమ్మర్ క్యాంపు ఈ నెల చివరి వరకు ఉంటుందని దీన్ని తిరుపతిలోని చిన్నారులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఇతర వివరాలు కొరకు భగత్ సింగ్ ట్యూషన్స్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ పి సాయి లక్ష్మిని 9490300496 సంప్రదించగలరని కోరారు.

తిరుపతిని అభివృద్ధి చేస్తా: జయ కుమార్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతి పట్టణాన్ని ప్రజలకు మౌలిక సదుపాయాలతో పాటు విద్య, వైద్యం ఇతర సౌకర్యాలను అధునాతన టెక్నాలజీను అందుబాటులోకి తీసుకొచ్చి స్వీయ ఆలోచనతో తిరుపతి పట్టణాన్ని అభివృద్ధి చేస్తానని ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి పార్టీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి టి జయ కుమార్ హామీ ఇచ్చారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతి ప్రజలు తనను గెలిపించాలని కోరారు. ఏడు ప్రధాన అంశాలను మ్యానిఫెస్టోలుగా రూపొం దించి ప్రజల్లో ప్రచారం చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో మహదేవ్, సుబ్రహ్మణ్యం, హరి ప్రసాద్, కృష్ణయ్య, జయంతి, సతీష్ కుమార్ పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థి ప్రచారం

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో సత్యవేడు స్వతంత్ర అభ్యర్థి జెడి రాజశేఖర్ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బుచ్చి నాయుడు కండ్రిగ మండలం లోని ఎన్టీఆర్ నగర్, వెస్ట్ వరత్తూరు, కారణి మిట్ట, కొత్త కండ్రిగ, నెరన్య కండ్రిగ, కరకంబట్టు, కుక్కం భాకంలో గ్రామాలలో జెడి రాజశేఖర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జెడి రాజశేఖర్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి నాయకుల ప్రచారం

ప్రజాశక్తి - సత్యవేడు: వైసిపి ప్రభుత్వం తరపున లబ్ధిపొందిన వారందరూ తమ ఓటేయాలని ప్రజలను సత్యవేడు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ కోరారు. మంగళవారం సత్యవేడు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేష్‌తో పాటు, వైసీపీ మండల అధ్యక్షుడు సుశీల్ కుమార్ రెడ్డి, జెడ్‌పిటిసి భర్త చంద్రశేఖర్ రెడ్డి, సురుటుపల్లి ఆలయ ఛైర్మన్ బాలాజీ రెడ్డి, మాజీ సురుటుపల్లి ఆలయ ఛైర్మన్ మునిశేఖర్ రెడ్డి, జెసి కన్వీనర్ సోమశేఖర్, ఆగ్రామాలకు సంబంధించిన సర్పంచులు, ఎంపిటీసీలు, వైసిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

చింతా రంగనాయకులుకు డాక్టరేట్



ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యా లయం లోని డిపార్ట్మెంట్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగ పరిశోధక విద్యార్థి చింతా రంగనాయకు డాక్టరేట్ ప్రదా నం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగం ఆచార్య కె సురేంద్ర బాబు పర్యవేక్షణలో 'యుటిలైజేషన్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ సోర్సెస్ బై రీసెర్చ్ స్కాలర్స్ అండ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్ ఇన్ బయోలాజికల్ సైన్సెస్‌లో 'ఏ స్టడీ ఇన్ ద సెలెక్టెడ్ యూనివర్సిటీస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అంశం పై సిద్ధాంత గ్రంథం విశ్వవిద్యాలయానికి సమర్పిం చినట్లు పేర్కొన్నారు. ఇందుకు అతనికి డాక్టరేట్ ప్రదా నం చేసినట్లు తెలిపారు. రంగ నాయకులకు డాక్టరేట్ రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరి శోధకులు, బంధు మిత్రులు, కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

ముస్లింలు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి -శ్రీకాళహస్తి: పట్టణానికి చెందిన పలువురు ముస్లింలు, ముస్లిం మహిళలు మంగళవారం టీడీపీలో చేరారు. టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల రిషితా రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు.

తిరుపతి రూరల్‌లో టిడిపికి ఎదురుగాలి

ఓటేరు పంచాయతీలో 30 మంది వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతి రూరల్ మండలంలో టిడిపి కూటమికి ఎదురు గాలి వీస్తోంది. ఆ పార్టీ నేతలకు భారీ షాక్ ఇస్తూ పెద్ద ఎత్తున యువత వైసిపిలో చేరుతున్నారు. తిరుపతి రూరల్ మండలం పరిధిలోని ఓటేరు పంచాయతీకి చెందిన 30 మంది యువత తుడా ఛైర్మన్, చంద్రగిరి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో మంగళవారం వైసిపిలో చేరారు. మోహిత్ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు. మోహిత్ గెలుపుకోసం తామంతా సిద్ధంగా ఉన్నామన్నారు. మోహిత్ రెడ్డి గెలుపునకు బాధ్యతగా పనిచేస్తామని వారు పేర్కొన్నారు. తమ పట్ల, వైసీపీ పాలన పట్ల ఎంతో నమ్మకంతో పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. కూటమి నుండి వైసిపిలో చేరిన వారిలో గురు మూర్తి, శ్రీనివాసులు, శశికుమార్, సాయికుమార్, బద్రి, హరి, సద్దామ్, శ్రీను, చోట సాయి, రవి చంద్ర, కార్తిక్, భాను, మనోహర్, ధనశేఖర్, లోకేష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ రాజా , మహేష్, మోహన్, పురుషోత్తం, కార్తీక్, ఆర్ముగం , మురగ, గోవిందా రెడ్డి, నాగరాజ పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌ల వద్ద అప్రమత్తంగా ఉండాలి

వైద్య సిబ్బందికి పిహెచ్‌సి వైద్యాధికారి ఆదేశం

ప్రజాశక్తి -దొరవారిసత్రం: ఈ నెల 13వ తేదీ నిర్వహించనున్న పార్లమెంట్, శాసనసభ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ బూత్‌ల వద్ద వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి చైతన్య వైద్య సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం దొరవారి సత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ వర్కర్లకు, సిబ్బందికి పలుసూచనలు చేశారు. ఆరోగ్య సిబ్బందితో పాటు విధిగా సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ఆశా కార్యకర్తలు ఉదయం7 గంటలకే అవసరమైన మెడిసిన్ కిట్‌లతో ఎవరికి నిర్ణయించిన బూత్‌ల వద్దకు వారు చేరుకోవాలని తెలిపారు. ప్రధానంగా వేసవి తీవ్రత అధికంగా ఉండడంతో ఏ ఒక్కరూ అనారోగ్యానికి గురి కాకుండా వడ దెబ్బకు లోను కాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు. దొరవారిసత్రం పిహెచ్‌సి పరిధిలో జరుగుతున్న 27 పోలింగ్ బూత్‌లకు ప్రథమ చికిత్స, మందులతో కూడిన కిట్లను వైద్యాధికారి సిబ్బందికి అందించారు. వాటిలో అవసరమైన ఔషధాలను, ఓఆర్ఎస్ ప్యాకెట్స్, ప్రథమ చికిత్స సామగ్రి ఏర్పాట్లను ఫార్మసిస్ట్ మమత పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ, సంపూర్ణమ్మ, పిహెచ్ఎన్ పద్మావతి, ఏఎన్ఎమ్స్, హెల్త్ అసిస్టెంట్, ఎంఎల్ హెచ్ పి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువలను కాపాడుకుందాం: సిపిఎం

ప్రజాశక్తి - సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గం కేవిబి పురం మండలంలోని వడ్డీ కండ్రిగ, బొజ్జోడు కండిగ గ్రామాల్లో ఇండియా బ్లాక్ లో భాగంగా సిపిఎం ఆధ్వర్యంలో కాంగ్రెస్‌కు మద్దతు తెలుపుతూ మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె వి బి పురం మండల కార్యదర్శి నాగలాపురం నాగరాజు మాట్లాడుతూ సత్యవేడు అసెంబ్లీ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాలగురవం బాబుకు, తిరుపతి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చింతామణికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కేవిబిపురం మండలంలోని పలు గ్రామాలలో సిపిఎం నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఇండియాపోరం కరపత్రాలు పంచి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యకర్తలు చంద్రయ్య, దేశమ్మ, వెంకటేశులు పాల్గొన్నారు.

'బొజ్జల వద్దు.. మధునే ముద్దు'



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: 'ఎప్పుడూ హైదరాబాద్ లో ఉండే బొజ్జల సుధీర్ రెడ్డి మనకు వద్దు.. నిరంతరం శ్రీకాళహస్తిలో ఉండే బియ్యపు మధుసూదన్ రెడ్డే మనకు ముద్దు' అని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఆయన శ్రీకాళహస్తి నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేశారు. కోవిడ్ లాంటి కష్ట కాలంలో సైతం ప్రాణాలు కూడా లెక్క చేయకుండా తాను నియోజకవర్గ ప్రజలకు అండగా ఉన్నానని చెప్పారు. అయితే ఖర్జూర పండు వ్యాపారిలా ఏడాదికో సారి శ్రీకాళహస్తికి వచ్చి ప్రజల కష్టాలు పట్టించుకోకుండా వ్యాపారలను మాత్రమే చక్కబెట్టుకుని పోయే బొజ్జల సుధీర్ లాంటి మనకెందుకని విమర్శించారు. ఏర్పేడు మండలం, మునలిపేడు, బత్తినయ్య కాలనీ, సరస్వతి కండ్రిగ, రాచపాలెం, కందాడు, సదాశివపురం, రాజుల కండ్రిగ, మడిబాక, పాయల్ సెంటర్, చెల్లూరు, కుమ్మర కండ్రిగ, గుల్ల కండ్రిగ, కుక్కలగుంట గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి స్వాగతం లభించింది.

పెన్షనర్స్ సమస్యల పరిష్కారానికి కృషి: అమరనాథరెడ్డి

ప్రజాశక్తి-పలమనేరు: రిటైర్డ్ ఎంప్లాయీస్, పెన్షనర్స్ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని మాజీ మంత్రి అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. ఆ మేరకు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం పలమనేరు రిటైర్డ్ ఎంప్లాయీస్ అండ్ పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారం చేపట్టాక పెన్షనర్స్ న్యాయమైన సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తామన్నారు.

గిరిజనుల అభ్యున్నతికి సిఎం వైఎస్ జగన్ కృషి

- నియోజకవర్గ గిరిజన సమస్యలు పరిష్కరిస్తా
- వెంకటగిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి- వెంకటగిరి: గిరిజనుల అభ్యున్నతికి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని వెంకటగిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుపల్లి రామ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక నేదురుమల్లి నివాసంలో గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ముఖ్యమంత్రీ గిరిజనుల అభ్యున్నతిని పట్టించుకోలేదని, సీఎంగా జగన్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి వారి అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. నియోజకవర్గ గిరిజనుల సమస్యలు పరిష్కరిస్తానన్నారు. అర్హులైన గిరిజనులకు నివాస స్థలాలు, సాగు భూములు, గిరిజన కాలనీలో మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తానని, ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా తనను, తిరుపతి ఎంపి అభ్యర్థి డాక్టర్ గురుమూర్తిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సూళ్లూరుపేట, వెంకటగిరి పరిశీలకులు కలిమిలి రాంప్రసాద్ రెడ్డి, కె ధనంజయ రెడ్డి, గిరిజన సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడు టి మల్లికార్జున్, మోపూరు అడివయ్యా, ఇంద్ర మల్లికార్జున్, ప్రభావతి, అంకయ్య, వెంకటాద్రి, మస్తాన్, విజయమ్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

బహుజన పాలకులతోనే దేశాభివృద్ధి: రామచంద్రరావు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): దేశంలో బహుజనులు అధికారాన్ని చేపడితే దేశం అభివృద్ధి చెందుతుందని అంబేద్కర్ ధర్మ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రామచంద్రరావు అభిప్రాయపడ్డారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశ ప్రధాని కార్పొరేట్ కంపెనీలకు జనరల్ మేనేజర్‌గా వ్యవహరిస్తున్నారని, ఆ కంపెనీలకు ప్రభుత్వ వాటాలను మళ్లించి వారిని బిలీనియర్లుగా మార్చే బాధ్యతను కొనసాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. దశాబ్దాలుగా భారతదేశ అభివృద్ధి చెందుతున్న దేశంగానే మిగిలిపోతోందని, భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశం అని చెప్పేవారు మాత్రం కోట్లకు పడగలు ఎత్తుతున్నారన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాన్ని అడ్డం పెట్టుకుని పేద ప్రజల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తామని మాయమాటలు చెప్పి గద్దనెక్కే పాలకులు అధికారం చేపట్టాక పేదల దుస్థితి గురించి పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఈ కారణం గానే దేశంలో పేదలు పేదలుగానే మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిఎస్‌పి నుండి తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థిగా విశ్రాంత న్యాయమూర్తి గుర్రప్ప పోటీ చేస్తున్నారని ఆయన అభ్యర్థిత్వాన్ని తిరుపతి పార్లమెంటు డివిజన్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల ప్రజలు బలపరచాలని కోరారు. ఈ సమావేశంలో నాగరాజు, చెంగల్రాయులు, గుణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అంబేద్కర్ ధర్మ పోరాట సమితి అధ్యక్షులు రామచంద్రరావు

యువకుడిపై కత్తితో దాడి

ప్రజాశక్తి -వెదురుకుప్పం: ఓ యువకుడుపై బాలుడు బటన్ చాకుతో దాడికి పాల్పడ్డ సంఘటన మండలంలోని బ్రాహ్మణపల్లెలో మంగళవారం చోటుచేసుకుంది. కార్వేటి నగరం సిఐ సత్తిబాబు కథనం మేరకు.. బ్రాహ్మణపల్లిలో విజయ్(23) బంధువుల అమ్మాయి వద్ద ఓ బాలుడు కొన్ని నగలు, నగదు తీసుకున్నాడు. ఈ విషయమై విజయ్ ఆ బాలుడిని ప్రశ్నించగా కోపంతో తన వెంట తెచ్చుకున్న చాకుతో అతనిపై దాడి చేశాడు. గాయపడిన ఇతనిని బంధువులు చికిత్స నిమిత్తం తిరుపతిలోని రుయాస్పత్రికి వైద్యం నిమిత్తం తరలించారు. సమాచారం అందుకున్న కార్వేటి నగరం సిఐ సంఘటన స్థలానికి చేరుకుని బాలుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన మీడియాకు తెలిపారు.

ఆత్మహత్యకు పాల్పడ్డ వ్యక్తి మృతి

ప్రజాశక్తి -సోమల: పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డ ఓ వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. సోమల మండలం ఇరికిపెంట పంచాయతీ వడ్డిపల్లి గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం(50) పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గుర్తించిన గ్రామస్తులు హుటాహుటిన 108 ద్వారా సోమల ప్రభుత్వ వైద్యశాలకు ఆపై సదుం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమవారం సాయంత్రం మృతి చెందాడు. మృతుడి భార్య పిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకట నరసింహులు తెలిపారు.

అక్రమ మద్యం పట్టివేత

- ముగ్గురు అరెస్టు - ఐదుగురు పరారీ

ప్రజాశక్తి -చిత్తూరు డెస్క్: అక్రమ మద్యం తరలిస్తున్న కంటైనర్‌తో స్వాధీనం చేసుకున్నామని సిఐ లక్ష్మయ్య తెలిపారు. ముందస్తు అందిన సమాచారం మేరకు మంగళవారం ఉదయం వాహనాలు తను తనిఖీ చేస్తుండగా కంటైనర్‌లో కర్ణాటక మద్యం గుర్తించి అందులో ఉన్న వ్యక్తులు ముగ్గురిని అదుపులోకి తీసుకొని విచారించగా చికూరుపల్లి చెందిన చంద్రయ్య కుమారుడు దిలీప్ గంట సుధాకర్ కుమారుడు గంటా భాస్కర్, తమిళనాడు రాష్ట్రం తిరువళ్లూరు జిల్లా శేఖర్ కుమారుడు మునియప్ప, తిరుపతికి చెందిన కృష్ణమూర్తి కుమారుడు ముని కేశవ కుప్పంకు చెందిన టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి శ్రీనివాసులు, బెంగళూరుకు చెందిన షాప్ యజమానులు ముగ్గురిపై కేసు నమోదు చేశామని తెలిపారు. అందులో ముగ్గురు వ్యక్తులు పట్టుబడ్డారని మిగిలిన ఐదుగురు పరారయ్యారని తెలిపారు. కర్ణాటక నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ ధరకు అమ్మి సొమ్ము చేసుకున్నామని వారు అంగీకరించారు. మద్యం విలువ రూ.43 లక్షలు అవుతుందని, వాహనం విలువ ఆరు లక్షల రూపాయలు, కారు, ద్విచక్ర వాహనం విలువ మూడు లక్షల రూపాయలు అవుతుందని తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐ మల్లికార్జున్, హెడ్ కానిస్టేబుల్ పురుషోత్తం, బాబు, కానిస్టేబుళ్లు ఉమా, నీరజాక్షి, హోంగార్డులు కోదండ, నటరాజ పాల్గొన్నారు.

ఇంటి వద్దే ఓటు హక్కు

ప్రజాశక్తి-బిఎన్‌కండ్రిగ: మండలంలో మంగళవారం విభిన్న ప్రతిభావంతులు, 85 ఏళ్లు నిండిన 8 మంది ఓటర్లు ఇంటి వద్దే ఓటు హక్కును మంగళవారం వినియోగించుకున్నట్లు సెక్టోరియల్ అధికారి రమణయ్య తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌వోలు పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థి ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న యాతాటి రమేష్‌బాబు

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: సత్యవేడు నియోజక వర్గం లోని నారాయణ వనం మండల కేంద్రంలో మంగళ వారం స్వతంత్ర అభ్యర్థి యాతాటి రమేష్ బాబు భారీ జన సమీకరణతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యవేడు అభివృద్ధి చెందా లంటే తనను గెలిపించాలని రమేష్ బాబు ఓటర్లను కోరారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి పల్లెలోనూ ఓటర్లు తనకు మద్దతు పలకడం, సత్యవేడు నియోజక వర్గానికి సంబంధించి తాను విడుదల చేసిన మ్యానిఫెస్టో బాగుందని ఆయన పేర్కొన్నారు. అందరికీ మంచి పనులు చేసేవాడినని తనకు గుర్తింపు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. మంచి విద్యావేత్త ఉన్న నీలాంటి వాళ్లే ఎమ్మెల్యేలుగా కావాలని తనకు ఓటర్లు దీవిస్తున్నారని రమేష్ బాబు పేర్కొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
చిత్తూరు - తిరుపతి
బుధవారం 8
మే 2024



సార్వత్రిక రణభేరి

ఓటుకు నోటు

ఒకటో సారి 2వేలు



- ప్రారంభమైన నగదు పంపిణీ
- తిరుపతి, చంద్రగిరి, చిత్తూరులో స్టార్ట్
- రెండు వేల చొప్పున తొలివిడత

ప్రజాశక్తి-తిరుపతి బ్యూరో

ఓటుకు నోటు పంపిణీ దాదాపుగా ఆరంభమైంది. అనుకున్న సమయానికి అనుకున్న విధంగా ఎలాంటి ఆటంకాలు లేకుండా అభ్యర్థులు నగదు పంపిణీని ప్రారంభించేశారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకొని ఓటర్లను నగదును అందజేస్తున్నారు. తిరుపతి, చంద్రగిరి, చిత్తూరు కేంద్రాల్లో మంగళవారం ఉదయం నుంచే నగదు ఓటర్లకు చేరుతున్నట్లు సమాచారం. పోలింగ్‌కి ఆరు రోజులు గడువు ఉండగానే నగదు పంపిణీ మొదలైంది. అయితే తొలి విడతగా రూ.2వేలు అందజేస్తున్నట్లు పార్టీ వర్గాల్లోంచి అందుతున్న సమాచారం. మలి విడతలో పోలింగ్ ముందు రోజు లేదా పోలింగ్ రోజు కేంద్రాలకు వెళ్లే సమాయంలో రూ.వెయ్యి అందివ్వాలని ప్లాన్ చేసినట్లు టాక్. అయితే మద్యంకి సంబంధించి ఇప్పటికే మండల ద్వితీయ స్థాయి నేతల నేతృత్వంలో రోజువారి క్వాటర్ బాటిళ్ల పంపిణీ అవుతున్నట్లు తెలియవచ్చింది.

మరికొన్ని గ్రామాల్లో ఇంటింటికీ కిలో చికెన్ అందజేస్తున్నట్లు పార్టీ నేతలు వాపోతున్నారు. ఆదివారం ఉదయం పెద్ద మొత్తంలో ప్రతి ఇంటికీ కిలో చికెన్ అందేలా ప్రణాళిక ఉందంట. కేంద్ర ఎన్నికల సంఘం తీవ్ర స్థాయిలో ఫ్రీ అండ్ ఫెయిర్‌గా ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే అధికారులు సోదాలు, తనిఖీలు చేపడుతన్నారు. అయినా ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నేతలు అనుకున్న సమయానికి అనుకున్నంత పంపిణీ చేయగలుగుతుండడం కొసమెరుపు. అనుకున్న విధంగానే వలంటీర్లుగా పని చేసిన వారి దగ్గర నగదు పంపిణీకి వైసీపీ యత్నిస్తున్నట్లు గ్రామాల్లోంచి సమాచారం అందుతోంది.

కాంగ్రెస్ పార్టీని ఆదరించండి

- డీసీసీ అధ్యక్షులు పోటుగారి భాస్కర్

ప్రజాశక్తి-వెదురుకుప్పం:

మండలంలోని పచ్చికాపల్లం ఎన్నికల ప్రచారంలో జీడీ నెల్లూరు కాంగ్రెస్ అభ్యర్థి రమేష్ బాబుతో పాటు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పోటుగారి భాస్కర్ పాల్గొన్నారు. మంగళవారం ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు అందించే సంక్షేమ కార్యక్రమాలను గురించి వివరించారు. హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చెందురాణి, ఓబీసీ చైర్మన్ చిరంజీవి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందుకూరి హుమేష్, ఎస్‌సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.జయచంద్ర, ఎన్.దాసురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ ముందురోజు ప్రకటనలకు...

ఎంసిఎంసి అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో



పోలింగ్‌కు ముందురోజు ప్రింట్ మీడియాలో రాజకీయ ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అన్ని రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ సూచించారు. అనుమతి లేకుండా రాజకీయ ప్రకటనలు ప్రచురించరాదని సూచించారు. గత అనుభవాల దృష్ట్యా, ఎన్నికల చివరి దశలో అభ్యంతరకరమైన, తప్పుదారి పట్టించే ప్రకటనల వల్ల ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగే అవకాశం ఉందని, ఇటువంటి ఉదంతాలు పునరావృతం కారాదన్నారు. ఒకవేళ ఎవరైనా ప్రచురించాలనుకుంటే ఎంసిఎంసి కమిటీ వారి ముందస్తు ధృవీకరణ ఉండాలన్నారు.

ధర్మకర్త నుంచి అమాత్యులుగా 'బొజ్జల'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:


రాజకీయాల్లో ఎప్పుడు ఎవరికి ఏ అవకాశం వస్తుందో చెప్పలేము. శ్రీకాళహస్తి నుంచి హైదరాబాద్‌కి వెళ్లి అక్కడే స్థిరపడిన బొజ్జల గోపాలకృష్ణారెడ్డి శ్రీకాళహస్తి రాజకీయాల్లో చక్రం తిప్పుతారని ఎవరూ ఊహించలేదు. అంతే కాకుండా వరుసగా మూడుసార్లు గెలిచి రికార్డు సృష్టించారు. నీలం సంజీవ రెడ్డి వరుసగా రెండుసార్లు మాత్రమే గెలిచారు. ఆ తర్వాత అద్దూరు బలరామి రెడ్డి మూడుసార్లు గెలిచినా వరుసగా గెలవలేదు. 1978లో కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై గెలిచిన ఉన్నం సుబ్రమణ్యం నాయుడు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులుగా పిఆర్ మాధవరావును నియమించారు. ఈ ధర్మకర్తల మండలిలో గోపాలకృష్ణారెడ్డి కూడా ఒక సభ్యుడు. 1983 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఓడిపోయిన తర్వాత టిడిపిలో చేరారు. ఆయనతో పాటు గోపాలకృష్ణారెడ్డి కూడా టిడిపిలో చేరడం జరిగింది. 1985లో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో మునిరామయ్య గెలుపు కోసం, 1988 ఉప ఎన్నికల్లో శ్రీరామమూర్తి గెలుపు కోసం కూడా పని చేశారు. పార్టీని మరింత అభివృద్ధి చేయడానికి వీలుగా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ఎన్టీ రామారావును ఒప్పించి గోపాలకృష్ణారెడ్డిని 1989లో దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులుగా నియమించారు. అదే సంవత్సరం జరిగిన సాధారణ ఎన్నికల్లో ఆయన మొదటిసారి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. ముఖ్యమంత్రులుగా ఉండిన చెన్నారెడ్డి, నేదురుమల్లి జనార్ధనరెడ్డి, కోట్ల విజయభాస్కర రెడ్డిలతో సఖ్యతగా ఉండి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. 1991లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కేవీబీ పురం మండలం రాజుల కండ్రిగ గ్రామంలో ఆయనపై హత్యాయత్నం జరిగింది. ఆ తర్వాత ఆయన చురుగ్గా వ్యవహరించారు. అదేవిధంగా 1994, 1999 ఎన్నికల్లో కూడా వరుసగా విజయం సాధించి రికార్డు సృష్టించారు. అప్పటి వరకు ఆయనకు ప్రధాన అనుచరుడిగా ఉండిన ఎస్‌సీవీ నాయుడు తిరుగుబాటు చేశారు. తనకు టికెట్ కావాలని పట్టుబట్టారు. అయితే అధిష్టాన వర్గం నిరాకరించడంతో ఆయన కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. గోపాలకృష్ణారెడ్డి మొదటిసారి ఓడిపోయారు. తిరిగి 2009, 2014 ఎన్నికల్లో ఆయన గెలిచారు. 2006 నుంచి 2019 వరకు వివిధ శాఖల మంత్రిగా వ్యవహరించారు. నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో జన్మభూమి కార్యక్రమం కింద చెరువుల ఆధునీకరణ చేపట్టారు. దీనిపై పెద్ద ఎత్తున దుమారం చెలరేగింది. అదేవిధంగా గృహ నిర్మాణ శాఖలో కోట్ల రూపాయల అవినీతి జరిగినట్లు కూడా ఆరోపణలు వచ్చాయి. రోడ్లు భవనాల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ప్రధాన రోడ్లను ఆర్‌అండ్‌బిలో చేర్చడంలో ఆయన చొరవ చూపారు. అంతేకాకుండా శ్రీకాళహస్తి పట్టణంలో సిమెంట్ రోడ్ల నిర్మాణం రాష్ట్రంలోనే మొదటిసారి చేపట్టడం జరిగింది. ప్రస్తుతం వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ ఉన్న ప్రాంతంలో ప్రభుత్వ ఆసుపత్రి ఉండేది. అయ్యలనాడు చెరువులో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుకు ఆయన కృషి చేశారు. బాలుర జూనియర్ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం ఆయన కృషి చేయడం జరిగింది. శాంతి భద్రతల విషయంలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడుగా ఉన్న సమయంలో నిత్యాన్నదానం పథకాన్ని, రాహు కేతు పూజలను ప్రారంభించారు. స్వామి అమ్మవార్లకు కొత్తగా రథాలు తయారు చేయించడం, పాత గాలి గోపురానికి మరమ్మతులు చేయించడం లాంటి పనులు ఆయన హయంలోనే జరిగాయి. ఆయన హైదరాబాద్లో నివాసం ఉండడం, మంత్రిగా పని చేస్తుండడంతో నియోజకవర్గంపై ఎక్కువ దృష్టి పెట్టలేకపోయారు. పార్టీలోని వర్గ విభేదాలను పరిష్కరించడానికి ఆయన చొరవ చూపలేదనే అపవాదు ఉంది. అంతేగాకుండా అప్పుడప్పుడు ఆయన కొందరిపై మండిపడుతూ ఉండడంతో 'కోపాల్' రెడ్డి అనే పేరు తెచ్చుకున్నారు. అయితే నాకోసం, నా స్వార్థం కోసం కోప్పడటం లేదు ప్రజల కోసం కోప్పడుతున్నాను అంటూ ఆయన సమర్థించుకునేవారు. నియోజకవర్గానికి ఎక్కువ సమయాన్ని కేటాయించలేక పోతున్నాననీ, తాను విజిటింగ్ ప్రొఫెసర్‌గా వ్యవహరిస్తున్నానని ఆయన వ్యాఖ్యానించేవారు. నియోజకవర్గంలో పలు పరిశ్రమలను ఏర్పాటు చేయడంలో చూపిన చొరవ స్థానిక యువతకు ఉపాధి కల్పించడంలో ఆయన శ్రద్ధ వహించలేదనే అపవాదు ఉంది. ప్రతి గ్రామానికి తాగునీరు ఇవ్వాలనే సంకల్పంతో ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణాన్ని ఆయన ప్రారంభించారు. 1995లో జరిగిన పార్టీ తిరుగుబాటులో ఆయన కీలకంగా వ్యవహరించి ఎమ్మెల్యేలకు వైశ్రాయి హోటల్‌లో (ప్రస్తుతం మారియట్) బస ఏర్పాటు చేయడం, చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయడంలో ఆయన ప్రముఖ పాత్ర పోషించారని చెప్తుంటారు. మంచి వక్త కాకపోయినా పేరుకు తగినట్లుగా రాష్ట్ర స్థాయిలో కీలక సమయాల్లో ఆయన చక్రం తిప్పిన సందర్భాలు చాలా ఉన్నాయి. చంద్రబాబు నాయుడుకు అత్యంత సన్నిహితుడు. 2019లో అనారోగ్యం కారణంతో పోటీ చేయలేదు. కుమారుడు సుధీర్‌రెడ్డికి టికెట్ ఇప్పించారు. అయితే ఆ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి బియ్యపు మధుసూదన్ రెడ్డి 38వేల అత్యధిక మెజార్టీతో గెలుపొందారు.



1983కు ముందు కాంగ్రెస్‌దే హవా

కొన్నిచోట్ల కమ్యూనిస్టులూ..





సికె నారాయణరెడ్డి
టి.నాగిరెడ్డి
గంధమనేని శివయ్య
వజ్రవేల్ శెట్టి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

మద్రాస్ ఉమ్మడి రాష్ట్రం నుంచి విడిపోయాక 1955లో ఉమ్మడి చిత్తూరు జిల్లా 16 నియోజకవర్గాలతో ఏర్పాటయ్యింది. 2009 నియోజకవర్గాల పునర్విభజనతో 14 నియోజకవర్గాలు కుదించబడ్డాయి. 1983కు ముందు జిల్లాలో కాంగ్రెస్, జనతా పార్టీ, డిఎంకె, కమ్యూనిస్టులదే హవా. నగరి, కుప్పం, పీలేరు నియోజకవర్గాల్లో కమ్యూనిస్టు పార్టీల నుంచి ఎంఎల్ఎలు అసెంబ్లీకి వెళ్లిన చరిత్ర ఉంది. నగరి, చిత్తూరు, పలమనేరు, పుంగనూరు, పీలేరు, మదనపల్లి, తంబళ్లపల్లి, వేపంజేరి, పుత్తూరు, తిరుపతి, చంద్రగిరి, సత్యవేడు, శ్రీకాళహస్తి నియోజకవర్గాల్లో ఎక్కువమంది కాంగ్రెస్ అభ్యర్థులే గెలుపొందారు. 1972 మధ్యంతర ఎన్నికల్లో అనంతపురానికిచెందిన నీలం సంజీవరెడ్డి శ్రీకాళహస్తి నుంచి కాంగ్రెస్ తరపున పోటీచేసి ఎంఎల్ఏగా గెలిచి, రాష్ట్ర ముఖ్యమంత్రి స్థానాన్ని అధిష్టించారు. నగరిలో చెంగారెడ్డి 1978 నుంచి 2004 వరకూ ఐదు పర్యాయాలు హ్యాట్రిక్ కొట్టారు. నేదురుమల్లి, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి క్యాబినెట్‌లో ఎక్కువకాలం మంత్రిగానూ ఉన్నారు. 1989లో వేపంజేరి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున పోటీచేసి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి క్యాబినెట్‌లో మంత్రిగా ఉన్నారు. వేపంజేరిలో హ్యాట్రిక్ సాధించారు. ఆ తరువాత ఆనియోజకవర్గం పునర్విభజనలో భాగంగా జీడీనెల్లూరుగా మారింది. ప్రస్తుతం ఆ స్థానాన్ని రెండు పర్యాయాలుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ గెలుస్తూ వచ్చింది. నారాయణస్వామి డిప్యూటీ సిఎంగా ఉన్నారు. పుత్తూరు కాంగ్రెస్ కంచుకోటగా ఉంది. 1962లో పుత్తూరు నుంచి సిపిఐ తరపున పోటీచేసి తరిమెల నాగిరెడ్డి గెలుపొందారు. 1967లోనూ అదే పార్టీ తరపున గంధమనేని శివయ్య శాసనసభకు వెళ్లారు. 1983లో టిడిపి ఎంట్రీతో గాలి ముద్దుకృష్ణమనాయుడు హ్యాట్రిక్ సాధిస్తూ, ఎన్టీఆర్ హయాంలో మంత్రిగా ఉన్నారు. ప్రస్తుతం ఆ నియోజకవర్గం నగరిలో కలిసిపోయింది. ఆయన కుమారుడు టిడిపి తరపున నగరి నుంచి పోటీ చేస్తున్నారు. ప్రస్తుతం నగరి నియోజకవర్గం రెండుసార్లుగా ఆర్‌కె రోజా వైసిపి తరపున మంత్రిగా ఉన్నారు. ప్రస్తుతం అదే పార్టీ నుంచి బరిలో ఉన్నారు.

పీలేరు నియోజకవర్గం 1955లో ఏర్పాటయ్యింది. కాంగ్రెస్ తరపున సైపుల్లా బేగం, జివి కుటుంబం, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎక్కువసార్లు ఎంఎల్ఎలుగా గెలుపొందారు. 1967లో సిపిఐ తరపున సికె నారాయణరెడ్డి తెలుపొంది అసెంబ్లీకి వెళ్లారు. ప్రస్తుతం ఆ నియోజకవర్గం గత రెండు పర్యాయాలుగా వైసిపి కైవసం చేసుకుంటూ ఉంది. తంబళ్లపల్లి, మదనపల్లిల్లోనూ కలిచెర్ల ప్రభాకర్‌రెడ్డి హ్యాట్రిక్ సాధిస్తూ వచ్చారు. ఆ తరువాత మూడుసార్లు టిడిపి తరపున లక్ష్మీదేవమ్మ కుటుంబం గెలుపొందుతూ వచ్చింది. ప్రస్తుతం వైసిపి ఆక్రమించింది. మదనపల్లిలో రాటకొండ కుటుంబం కాంగ్రెస్ తరపున గెలుపొందుతూ వచ్చింది. ఆ తరువాత టిడిపి, ప్రస్తుతం వైసిపి ఉంది. చిత్తూరులో సికెబాబు కాంగ్రెస్ తరపున హ్యాట్రిక్ సాధిస్తూ వచ్చారు. ప్రస్తుతం ఆ నియోజకవర్గం వైసిపి కైవసం చేసుకుంది. కుప్పంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు 1983కు ముందునుంచి పోటీపడ్డాయి. 1962లో కుప్పం నుంచి వజ్రవేలుశెట్టి ఎంఎల్ఏగా గెలుపొందారు. 1989 నుంచి వరుసగా టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు గెలుపొందుతూ వచ్చారు. సత్యవేడులోనూ కాంగ్రెస్, జనతా కాంగ్రెస్ పోటీ పడ్డాయి. పక్కనే తమిళనాడు ప్రభావంతో అన్నాడిఎంకె, డిఎంకె ఎంఎల్ఎలు గెలుపొందారు. 1983 తరువాత ఆ స్థానాన్ని టిడిపి కైవసం చేసుకుంది. ఐదు పర్యాయాలు టిడిపి గెలిచింది. 2019లో వైసిపి కైవసం చేసుకుంది. తిరుపతిలోనూ కాంగ్రెస్ నుంచి ఎక్కువమంది గెలుపొందారు. 1978లో అగరాల ఈశ్వర్‌రెడ్డి కాంగ్రెస్ తరపున పోటీచేసి అసెంబ్లీ స్పీకర్‌గా ఉన్నారు. టిడిపి ఎంట్రీ అయిన తరువాత ఎన్టీ రామారావు బోణీ చేశారు. కత్తుల శ్యామల, ఆవుల మోహన్, చదలవాడ క్రిష్ణమూర్తి, వెంకటరమణ, సుగుణమ్మ గెలుస్తూ వచ్చారు. ప్రజారాజ్యం పార్టీ తరపున చిరంజీవి గెలుపొంది రాజీనామా చేశారు. ప్రస్తుతం వైసిపి కైవసం చేసుకుంది.

పుంగనూరు కాంగ్రెస్ అడ్డా. ఎన్టీఆర్ ప్రభంజనంతో 1983లో నూత్నకాల్వ రామకృష్ణారెడ్డి ఎంఎల్ఏగా గెలుపొందారు. ప్రస్తుతం మూడు పర్యాయాలుగా వైసిపి తరపున పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హ్యాట్రిక్ సాధిస్తూ వచ్చారు. మంత్రిగా ఉన్నారు. చంద్రగిరిలోనూ కాంగ్రెస్ తరపున గెలుపొందుతూ ఉంది. 1978లో నారా చంద్రబాబునాయుడు తొలిసారి పోటీచేసి కాంగ్రెస్ తరపున పోటీచేసి మంత్రి అయ్యారు. సినిమాటోగ్రఫీ మంత్రిగానూ ఉన్నారు. 1989 నుంచి నాలుగుసార్లుగా కాంగ్రెస్ తరపున గల్లా అరుణకుమారి హ్యాట్రిక్ సాధించారు. ఒకప్పుడు కాంగ్రెస్ కంచుకోటలుగా ఉన్న నియోజకవర్గాలన్నీ టిడిపి ఎన్టీఆర్ ప్రభంజనంతో టిడిపి పాగా వేసింది. ప్రస్తుతం అవే స్థానాలనూ వైసిపి కైవసం చేసుకుంది.

ఒకప్పుడు కాంగ్రెస్ తరపున పోటీచేసిన ఉద్దండులు

రెడ్డివారి చెంగారెడ్డి, గుమ్మడి కుతూహలమ్మ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అగరాల ఈశ్వర్‌రెడ్డి, గల్లా అరుణకుమారి

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కమ్యూనిస్టులుగా అసెంబ్లీలోకి వెళ్లింది వీరే..

1. గంధమనేని శివయ్య 2. వజ్రవేల్ శెట్టి 3. సికె నారాయణరెడ్డి 4. తరిమెల నాగిరెడ్డి



రెడ్డివారి చెంగారెడ్డి
గుమ్మడి కుతూహలమ్మ
అగరాల ఈశ్వర్‌రెడ్డి
గల్లా అరుణకుమారి
పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పూతలపట్టులో ఆ మాజీలతో ముప్పు

- వైసీపీ తరపున ప్రచారంలో లలితకుమారి
- దూకుడు పెంచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎంఎస్ బాబు
- ప్రధాన పార్టీ అభ్యర్థులు ఆ ఇద్దరితో ఉక్కిరిబిక్కిరి
- చర్చనీయాంశంగా పుతలపట్టు రాజకీయం

అప్పటి వరకూ స్తబ్ధుగా ఉన్న పూతలపట్టు నియోజకవర్గ రాజకీయం మాజీ ఎమ్మెల్యేల ఫిరాయింపులతో ఒక్క సారిగా వేడెక్కింది. ప్రధాన పార్టీల అంచనాలు ఒక్కసారిగా తారుమారైయ్యేంత పరిస్థితి ఏర్పడింది. టీడీపీ మాజీ ఎమ్మెల్యే లలితకుమారి వైసీపీ తీర్థం పుచ్చుకోగా తాజా మాజీ వైసీపీ ఎమ్మెల్యే ఎంఎస్ బాబు కాంగ్రెస్ పార్టీలో చేరి బరిలో దిగారు. దీంతో లలితకుమారి వైసీపీ ఎమ్మెల్యే తరఫున ప్రచారం చేస్తూ టీడీపీ ఓట్లను ప్రభావితం చేసే పరిస్థితి ఉందన్న క్రమంలోనే ఎంఎస్ బాబు వైసీపీని వీడి కాంగ్రెస్ తరపున పోటీ చేస్తుండడంతో వైసీపీ ఓట్లు చీలే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది పూతలపట్టులో మరింత ఉత్కంఠ పెరుగుతోంది.

- ప్రజాశక్తి-పూతలపట్టు

నియోజకవర్గంలో ఐదు మండలాలు ఉండగా అందులో 2,23,864మంది ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గాల పునర్విభజనలో ఏర్పడ్డ పూతలపట్టులో తొలి నుంచి అభ్యర్థులు స్వల్ప మెజారిటీతో గెలుపొందారు. 2019ఎన్నికల్లో ఎంఎస్ బాబు వైసీపీ నుంచి పోటీ చేసి దాదాపు 29వేల మెజారిటీని సాధించారు. మారిన రాజకీయ పరిస్థితుల వల్ల టికెట్ ఆశించి దక్కకపోవడంతో మాజీ ఎమ్మెల్యే లలితకుమారి టీడీపీని వీడి వైసీపీలో చేరింది. వైసీపీలో సీటు దక్కక ఎంఎస్ బాబు వైసీపీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. కాగా టీడీపీ నుంచి బరోలో జర్నలిస్ట్‌గా ఉన్న డాక్టర్ కలికిరి మురళిమోహన్ ఉన్నారు. వైసీపీ నుంచి మాజీ ఎమ్మెల్యే సునీల్‌కుమార్ పోటీ చేస్తున్నారు. ఒక రకంగా కాంగ్రెస్, వైసీపీ, టీడీపీల మధ్య త్రిముఖ పోరు నెలకొన్నట్లే అయింది. ప్రధాన పార్టీల్లో సీట్లు దక్కని ఆ మాజీ ఎమ్మెల్యేలు ఓటర్లను ప్రభావితం చేస్తారని ఇరుపార్టీల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది.

కాంగ్రెస్ దెబ్బ ఎవరికో..?

కాంగ్రెస్ నుంచి బరిలో ఉన్న ఎంఎస్ బాబు ఓట్ల చీలిక ఏ పార్టీపై ప్రభావం చూపుతోందోనని విశ్లేషకుల మధ్య చర్చలు సాగుతున్నాయి. ప్రచారంలో ఎమ్మెస్ బాబు నేరుగా తమకు ఓటు వేయకపోయినా పరవాలేదు కానీ వైసీపీకి ఓటు వేయొద్దని ఓటర్లకు చెబుతున్నట్లు తెలుస్తోంది. దీంతో వైసీపీలో ఒకంత నైరాస్యం నెలకొంది. డబ్బుల ప్రవాహంతో టిడిపి ఓట్లను కూడా చీల్చే అవకాశం ఉన్నట్లు మరి కొంతమంది చెప్పుకొస్తున్నారు. కాంగ్రెస్‌తో ఎవరికి ప్రమాదం పొంచి ఉందో వేచి చూడాల్సి ఉంది.

భారీగా ఫిరాయింపులు..

పూతలపట్టు నియోజకవర్గంలో ఫిరాయింపులు జోరుగా సాగుతున్నాయి. బంగారుపాళ్యం మండలం నుంచి అత్యధికంగా వైసిపి తీర్థం పుచ్చుకుంటున్నారు. అందుకు తగ్గట్టుగానే వైసీపీకి బలమైన పలు గ్రామాలు టిడిపిలో చేరుతున్నాయి. ఇందులో తమ పార్టీ వారికే తాము కండువాలు కప్పుకొని పార్టీకి వస్తున్నట్లు ప్రచారాలు జరుగుతున్నాయన్న వార్తలు వినిపిస్తున్నాయి. ప్రధాన పార్టీలా అభ్యర్థులు మాత్రం ప్రచారంలో ఒకరికి మించి ఒకరు దూసుకుపోతున్నారు.



లలిత కుమారి



ఎం.ఎస్ బాబు

ఈ మారు ఆదిక్యం ఎవరిదో.?

నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి మూడు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఇందులో ఒక్కసారి కాంగ్రెస్ నెగ్గగా.. రెండుసార్లు వైసిపి అభ్యర్థులు గెలుపొందారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఆధిక్యతపై నాయకులు కన్నేశారు. పూతలపట్టు, ఐరాల , బంగారుపాల్యం మండలాలు కాస్త టిడిపికి బలంగా ఉన్నా యాదమరి, తవణంపల్లి మండలాలు మాత్రం వైసిపికి మరింత బలం చేకూరుస్తాయి. ఈ మారు బంగారుపాల్యం మండలం నుంచి వైసీపీకి ఆధిక్యత పెరుగుతుందని ఆ పార్టీ నాయకులు అంచనా వేసుకుంటున్నారు.

మాజీ ఎమ్మెల్యే బలం కలిసి వచ్చేనా..?

నియోజకవర్గం నుంచి మూడు పర్యాయాలు తెదేపా అభ్యర్థిగా బరిలో దిగి ఓటమిపాలై.. ఇటీవల వైసీపీ తీర్థం పుచ్చుకున్న లలిత కుమారి బలం వైసీపీకి కలిసొస్తుందని ఆ పార్టీ భావిస్తోంది. సౌమ్యరాలిగా నియోజకవర్గంలో మంచి పేరున ఈమెకు బంధువర్గం కూడా బలంగా ఉండడంతో ఆమె ప్రభావం ఏ మేర కలిసి వస్తుందో చూడాల్సి ఉంది.

అభివృద్ధి కోసం టీడీపీని ఆదరించండి



ప్రజాశక్తి-రామకుప్పం: గ్రామ స్థాయిలో అభివృద్ధి పనులు జరగాలంటే ప్రతి ఒక్కరూ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని ఆదరించాలని ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి పత్రా నారాయణ, టీడీపీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసింహులు, మాజీ ఎంపీపీ అంజనేయ రెడ్డిలు కోరారు. మంగళవారం బంధార్లపల్లి వీర్నమల తదితర పంచాయతీల్లో నిర్వహించిన శంఖారావం కార్యక్రమంలో సూపర్ సిక్స్ పథకాల్ని ఇంటింటా వివరించారు. వైసిపి పాలనలో అభివృద్ధి కుంటుపడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో వైసీపీ చీకటి పాలనలో అరాచకాలు, దౌర్జన్యాలు పెరిగిపోయి.. అన్ని వర్గాల ప్రజలకు రక్షణ కరువైందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి శరవేగంతో జరగాలన్న, సంక్షేమ పథకాల ద్వారా అర్హులందరికీ మరింత ఆర్థిక, ఆసరా అందాలన్న అది టీడీపీ కూటమి ప్రభుత్వానికే సాధ్యమన్నారు. కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు అనూహ్యమైన అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. మరింత అభివృద్ధి చెందాలంటే అందరూ టిడిపిని ఆదరించి చంద్రబాబును అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో నందారెడ్డి, మునరెడ్డి, సుబ్రీ, రమేష్, జేఈ, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్



ప్రజాశక్తి-వికోట: మండల కేంద్రమైన వీకోటలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో హజ్ యాత్రికులకు మంగళవారం వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వైద్య అధికారి డాక్టర్ మురళి తెలిపారు. వికోట, కుప్పం, పలమనేరు, పెద్దపంజాణి మండలాలకు చెందిన 57మంది హజ్ యాత్రకు వెళ్తున్న వారికి రైతు సిబ్బంది వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ టీకాల కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవి రాజు, హజ్ కమిటీ ఏపీ స్టేట్ నోడల్ ఆఫీసర్ ఘనీ తస్లిం పర్యవేక్షించారు. జిల్లా స్టాటిస్టికల్, హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి గుణశేఖర్ వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలు వారి పనితీరును తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. శిబిరానికి హాజరైన వారికి హజ్ కమిటీ సభ్యులు భోజనం ఇతర మౌలిక సదుపాయాలు కల్పించారు. కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారి రాజేష్, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి: నరసింహులు



ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని నక్కలాంపల్లి గ్రామంలో తెలంగాణ టిడిపి రాష్ట్ర మాజీ అధ్యక్షులు పొలిట్ బ్యూరో సభ్యులు బక్కినేని నరసింహులు మంగళవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఓటర్లను అభ్యర్థించారు. నరసింహులు మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు రాజ్యం వస్తేనే పేద ప్రజలు బాగుపడతారు అని ఆయన అన్నారు. కార్యక్రమంలో నాయకులు నిధి, మోహన్ మురళి, చంగ్రాయిరెడ్డి, హేమశేఖర్‌రెడ్డి, చంగల్ రాయులు, సురేష్‌కుమార్, మోహన్ యాదవ్, రాజశేఖర్ వర్మ, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను ఆదరించండి: సీకే బాబు



ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: కూటమి అభ్యర్థులను అదరించాలని మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి వరుణ్‌కుమార్, సీకే బాబు తనయుడు సాయి కష్ణారెడ్డిలు పిలుపునిచ్చారు. ఈ మేరకు నగరంలోని 16వ డివిజన్ పరిధిలోని దుర్గానగర్ కాలనీలో కూటమి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థుల తరపున ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని పలువురు మహిళలు నిత్యం సమస్యలతో కొట్టుమిట్టాడుతూ ఉన్నామని, అధికారులు దష్టికి తీసుకెళ్లినా సమస్యలను పరిష్కరించే నాథుడే లేదని అవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు గురజాల జగన్మోహన్, దగ్గుమళ్ళ ప్రసాదరావులను గెలిపించాలని, స్థానికంగా నెలకొనే సమస్యలను పరిష్కరించే బాధ్యత తాము తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అశోక్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరి, చిట్టిబాబు, రుద్రయ్య, చిట్టి, విష్ణు, రాజా ఉమ్మడి పార్టీల నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఏఆర్‌టి సెంటర్ తనిఖీ

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ప్రభావతి దేవి మంగళవారం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలోని ఏ ఆర్‌టి సెంటర్‌ని ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, పలు రికార్డులను పరిశీలించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఎవరికైనా వివిధ వ్యాధులకు లోనై, బరువు తగ్గిపోతు లక్షణాలు ఉంటే ఇక్కడ రక్త పరీక్ష చేయించుకుని హెచ్ఐవి పాజిటివ్ ఉన్నట్లయితే రహస్యంగా ట్రీట్మెంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్ ,డాక్టర్ రెడ్డెప్ప, ఏ ఆర్ టి స్టాఫ్ పాల్గొన్నారు.



టిడిపి నుంచి వైసిపిలో చేరిక



ప్రజాశక్తి చిత్తూరుఅర్బన్: చిత్తూరు కార్పొరేషన్ పరిధిలోని 20వ వార్డ్ ఇరువరం నుంచి 50మంది టిడిపి కార్యకర్తలు మంగళవారం చిత్తూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంసీ విజయనంద రెడ్డి సమక్షంలో ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను స్వాగతిస్తూ టీడిపిని వీడి వైసీపీలో చేరిన్నట్లు విజయానందరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ అముద, నాయకులు పాల్గొన్నారు.

కల్లూరులో పోలీసుల కవాతు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం కల్లూరు మండల పోలీస్‌స్టేషన్ పరిధిలో కల్లూరు ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, చిత్తూరు 1వ పట్టణ ఇన్స్పెక్టర్ విశ్వనాథ రెడ్డి, పూతలపట్టు ఇన్స్పెక్టర్ ప్రసాద్ కేంద్ర సాయుధ బలగాల ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కల్లూరు మండలాలలో ఆయా ఎస్ఐల ఆధ్వర్యంలో గ్రామాలు, వీదులలో, ముఖ్యమైన కాలనీలలో కవాతు కొనసాగింది. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా ప్రజలకు ఎలక్షన్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతవరణం కల్పించడమే ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు.

నారా భువనేశ్వరి పర్యటన విజయవంతం చేద్దాం: టీడీపీ నేతలు



ప్రజాశక్తి-రామకుప్పం: మాజీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి రామకుప్పం మండల పర్యటనను విజయవంతం చేద్దామని టీడిపి నేతలు పిలుపు నిచ్చారు. మంగళవారం టీడిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. రెండు రోజుల కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా బుధవారం నారా భువనేశ్వరి రామకుప్పం మండలంలో చంద్రబాబు తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. బందర్లపల్లి, పెద్దగెరిగపల్లి, పళ్లికుప్పం, పంద్యాలమడుగు, పీఎంకే తాండా, ననియాల, పెద్దురు, అరిమానిపెంట, వీర్ణమల, బల్ల, కుర్లపల్లి, గోవిందపల్లి గ్రామాల్లో పర్యటన అనంతరం కుప్పం మండలంలో పర్యటించనున్నారు. ఆమె పర్యటన సందర్భంగా పెద్ద ఎత్తున టీడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, తరలిరావాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఆనందరెడ్డి, మునసామి, ఆంజనేయ రెడ్డి, నరసింహులు, రామమూర్తి, రామకృష్ణాప్ప, కామరాజు నాయక్, పెరుమాళ్, మనోహర్, జయశంకర్, సత్యా, రఫీ పాల్గొన్నారు.

దళితులను గురజాల జగన్మోహన్ కించపరచలేదు: పూర్ణిమ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్:



దళిత మహిళను అయిన తనను గురజాల జగన్మోహన్ కించపరిచే విధంగా మాట్లాడలేదని గుడిపాల మండలం తిరుమల కుప్పం గ్రామానికి చెందిన పూర్ణిమ వెల్లడించారు. ఈ మేరకు చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం పూర్ణిమ తన కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మూడు రోజుల క్రితం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ తమ గ్రామంలో ఎన్నికల ప్రచారం కోసం వచ్చారని చెప్పారు. ఆ సందర్భంలో "నన్ను నా భర్త మోసం చేసి వదిలిపెట్టి వెళ్లిపోయాడని" చెప్పడంతో స్పందించిన గురజాల జగన్మోహన్ భర్తను రప్పించి మాట్లాడి తనకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ విషయాలను ఆ గ్రామానికి చెందిన కొందరు సెల్ ఫోన్ల ద్వారా వీడియో చిత్రీకరించి గురజాల మాటలను వక్రీకరించారని తప్పు బట్టారు. వైసిపి పార్టీ వాళ్లు గురజాల పైన నిరాధారపు ఆరోపణలు చేయడం సమంజసం కాదని హితవు పలికారు. గురజాల జగన్మోహన్ తమ మండలానికి చెందిన వ్యక్తని, దళితులు కష్టనష్టాలు తెలిసిన వ్యక్తని, దళితులను కించపరచరని అలాంటి ఉన్నతమైన వ్యక్తి పైన ఈ బ్లూ మీడియా వాళ్ళు తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. నిరాధారమైన ఆరోపణలు చేయడం మానుకోవాలని లేదంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

అభివృద్ధి చూసి ఓటేయండి: కృపాలక్ష్మి

ప్రజాశక్తి-కార్వేటినగరం: తన తండ్రి నియోజకవర్గంలో ఇన్నాళ్లు చేసిన అభివృద్ధిని చూసి ఓటేయాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఎంపీపీ లతబాలాజీ, సర్పంచ్ ధనంజయవర్మ ఆధ్వర్యంలో తన సోదరి ప్రతిభా గాంధీతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కృపాలక్ష్మి

కృపాలక్ష్మి మాట్లాడుతూ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. మరింత అభివృద్ధి జరగాలన్నా, సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరో సారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సి అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజలందరూ ఆలోచించి ఫ్యాను గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్‌రాజు, లోకనాథరెడ్డి, ప్రభాకర్రెడ్డి, శేషాద్రి, కట్లరవిరెడ్డి, లడ్డు, దొరబాబు, మురళీ, ధనశేఖర్యాదవ్వు, శివప్రకాష్ మొదలి, అంబిక, మోహనమ్మ, గిరిజ, దనశేఖర్ మొదలి, గోపి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

జీడీ నెల్లూరులో గెలిచి బాబుకు గిఫ్ట్ ఇస్తా: థామస్



ఎన్నికల ప్రచారంలో జీడీ నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీలోని 49 కొత్తపల్లి మిట్ట బసవరెడ్డిపల్లి, బోడి దేవరపల్లి, రామకృష్ణాపురం గ్రామాలలో టీడీపీ ఎన్నికల ప్రచారం జరిగింది. నేతల ప్రసంగం రసవత్తరంగా సాగింది. మంగళవారం ప్రచారంలో భాగంగా మన ఇంటికి మన థామస్ కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షులు గంధమనేని జయశంకర్ నాయుడు, సూరిరెడ్డి, కొత్తపల్లి యువత ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీడీ నెల్లూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు, చిత్తూరు మాజీ ఎమ్మెల్యే సీకే బాబుతో కలిసి పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ వారు అధికారంలోకి ప్రవేశబెట్టబోయే సంక్షేమ పథకాలను వివరించారు. సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ నేపథ్యంలో ప్రచారం నిర్వహిస్తుండగా వైసీపీ నేతలు జెండాలతో దర్శనమిచ్చారు. దీంతో అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. విషయం తెలుసుకున్న ఎస్ఆర్ పురం ఎస్ఐ రాజకుల్లయప్ప అక్కడకు చేరుకొని పరిస్థితిని అదుపు చేశారు. ఈ సందర్భంగా టీడీపీ అభ్యర్థి డాక్టర్ మునస్వామి థామస్ మాట్లాడుతూ.. ప్రజల్లో రోజురోజుకీ తెలుగుదేశం వైపుకి సానుభూతి పెరుగుతోందన్నారు. వైసిపి నేతలు పరోక్ష దాడులకు తెగబడుతున్నారని విమర్శించారు. వీరిని ఎదుర్కొని జీడీ నెల్లూరులో గెలిచి చంద్రబాబుకు గిఫ్ట్‌గా ఇస్తానన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు సిఆర్ రాజన్, రాజశేఖర్ నాయుడు, యోగేశ్వర్ నాయుడు, గురునాథం, జీవన్ కుమార్, గుణశేఖర్, నవీన్ కుమార్, అజిత్, లోకేష్, దుర్గ శంకర్, ధనంజయ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **CH. PUNYAMURTHY S/o Late C. SUBRAMANAYAM Aged 50 years, resident of D.No.23-8-112, Royal Nagar, Near Canara Bank, Tirupati, Tirupati District, ANDRA PRADESH.**

Name of political party: **United Republican Party of India**

Name of Election : **ELECTION TO THE HOUSE OF THE PEOPLE (LOKSABHA) General Election to House of the People (Lok Sabha) - 2024**

*Name of Constituency: **23- (SC)TIRUPATI PARLIAMENTARY CONSTITUENCY**

I, **CH. PUNYAMURTHY**(Name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A)Pending Criminal cases

Sl. No.	Name of the Court	Case No.and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1)	Civil Judge (Junior Division), Pakala.	C.C.No. 111/2018,	Under Trail	Sec. 138 of Negotiable instrument Act, 1881
2)	2nd Additional Civil Judge (Junior Division), Tirupati	STC.No. 1625/2022	Under Trail	Sec. 138 R/W 142 of Negotiable instrument Act, 1881
3)	Vth Additional District Judge Tirupati.	CRLA No.119/ 2022	Appeal is pending	Sec. 138 of Negotiable instrument Act, 1881

(B) Details about cases of conviction for Criminal Offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of office(s) & punishment imposed	Maximum Punishment Imposed
1)	VIth Additional District Judicial Magistrate Junior Tirupati 04-08-2022	Cheque Bounce case Conviction for Period of one year and also to pay compensation Rs. 4,50,000/-	One Year

Sd/- CH. PUNYAMURTHY
23-(SC)TIRUPATI PARLIAMENTARY Constituency

కాంగ్రెస్ తోనే దేశాభివృద్ధి

తిరుపతి ఎంపీ అభ్యర్థి చింతామోహన్



ప్రజాశక్తి- గూడూరు టౌన్: కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చి పది సంవత్సరాలలో ఎక్కడా ఎటువంటి అభివృద్ధి లేదని, మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల రిజర్వేషన్లు రద్దు చేయాలని ఆలోచనలో ఉందని కాంగ్రెస్ పార్టీ తిరుపతి ఎంపీ అభ్యర్థి చింతామోహన్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని కోనేటిమీట్టలో కాంగ్రెస్ పార్టీ తిరుపతి ఎంపీ అభ్యర్థి చింతా మోహన్, గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి రామకష్ణారావు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ మేనిఫెస్టోను వివరించారు. చింతామోహన్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎటువంటి అభివద్ధి లేదని మళ్లీ ఎన్నికల్లో గెలిస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం విభజన చట్టంలో దుగరాజ పట్టణ పోర్టు నిర్మాణం ఆమోదించిందని తర్వాత వచ్చిన ప్రభుత్వాలు పోర్టు నిర్మాణం కాకుండా గూడూరు డివిజన్ ప్రజలకు తీవ్రఅన్యాయం చేశారని పేర్కొన్నారు. ఈప్రచారంలో నాయకులు పూల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ సంక్షేమ పథకాలు

కాంగ్రెస్ అభ్యర్థి బాల గురవం బాబు



ప్రజాశక్తి- నాగలాపురం: నాగలాపురంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాల గురవం బాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేయబోయే హామీలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో మోడీ పాలనలో ఆదాని ప్రపంచంలోనే అత్యంత కుబేరుడుగా చేయడం తప్ప దేశ ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. ప్రజలు గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరిస్తే ప్రతి మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయలు, రైతులకు రుణమాఫీ రూ.2లక్షలు, వద్ధులకు పెన్షన్ రూ.5వేలు, ఇల్లు కట్టుకోవడానికి రూ.5లక్షలు, ప్రతి ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం, ఎస్సీ, ఎస్టి, ఓబిసి, విద్యార్థులకు సంవత్సరానికి రూ.30 వేలు, పీజీ విద్యార్థులకు రూ.40 వేలు అందిస్తామని పేర్కొన్నారు. మండలం సిపిఎం కార్యదర్శి మురుగేషన్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సింధూజ, ఆరుముగం, నిర్మల పాల్గొన్నారు.

యథావిధిగా రిజర్వేషన్లు

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాకేష్ రెడ్డి

ప్రజాశక్తి- పుత్తూరు టౌన్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను యథావిధిగా కొనసాగిస్తారని నగరి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాకేష్ రెడ్డి హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరి నియోజవర్గం నింద్ర, నగరి మున్సిపాలిటీలో ఏఎన్ కండ్రిగ, టీఆర్ కండ్రిగ, ఇందిరమ్మ ఇల్లు, వడమాలపేట, పుత్తూరు మండలంలో ఉత్తరపు కండ్రిగ ప్రాంతాలలో ఇండియా కూటమి ఉమ్మడి అభ్యర్థి రాకేష్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ పథకాలు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను యథా విధిగా కొనసాగిస్తామని తెలిపారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. డిసిసి జనరల్ సెక్రెటరీ పురుషోత్తం రెడ్డి, చిరంజీవి రెడ్డి, నాగేశ్వరరావు, రత్నం, నగిరి మండల ప్రెసిడెంట్ కుమార్, పుత్తూరు మండలం ప్రెసిడెంట్ కేశవులు, దేసప్పన్, దివాకర్, సుబ్రమణ్యం, కైలాసం, పరంధామన్, దివాకర్ బాబు, వెంకటేష్, మహేష్, హరీష్, అజిత్, ప్రభాకర్, చిన్ని, సతీష్ పాల్గొన్నారు.



జనాదరణే మా బలం

ఇంటింటి ప్రచారంలో ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు



చిత్తూరు నగరంలోని లాయర్స్ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న దగ్గుమళ్ళ ప్రసాదరావు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జనాధరణే తమకు బలమని.. ప్రజల దీవెనలతో 2024 సార్వత్రిక ఎన్నికల్లో గెలవబోతున్నామని చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. ఇంటింటా ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం చిత్తూరు నగరంలోని లాయర్స్ కాలనీలో దగ్గుమళ్ళ ప్రసాదరావు, టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీలోని ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను అందిస్తూ ఓట్లను అభ్యర్థించారు. లాయర్స్ కాలనీ ప్రజలు కూడా దగ్గుమళ్ళను సాదరంగా ఆహ్వానిస్తూ.., ఆప్యాయంగా పలకరించారు. తమ ఓటు సైకిల్ గుర్తుకే వేస్తామంటూ చెప్పారు. జగన్ పాలనలో తాము అన్ని రకాల నష్టపోయామని, వాపోయిన స్థానికులు.., చంద్రబాబు నాయుడే.. తమకు కాబోయే సీఎం అంటూ నినదించారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన వైసిపి పాలన తమకు అవసరం లేదన్నారు. విద్యావంతుడైన దగ్గుమళ్ళ ప్రసాదరావు గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని, ఆయన అభ్యర్థిత్వాన్ని బలపరుస్తామన్నారు. ఉమ్మడి అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ చిత్తూరు ప్రజలు అందిస్తున్న ఆధరణాభిమానాలను తాను ఎప్పుడు గుర్తుపెట్టుకుంటానని, చిత్తశుద్ధితో ప్రజలకు సేవ చేసి.. రుణం తీర్చుకుంటామన్నారు. అనంతరం కట్టమంచిలో కొలువైన వినాయకస్వామిని దర్శించుకని మీడియాతో మాట్లాడారు. చిత్తూరు పార్లమెంటు పరిధిలో తాను ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఆత్మీయంగా ఆదరిస్తున్నారని చెప్పారు. ప్రజల ఆశీస్సులున్న తన గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. తన పార్లమెంటు సెగ్మెంట్లోని ఏడు నియోజకవర్గాల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యమన్నారు. ఎన్డీఏ కూటమిని గెలిపిస్తే.., ఆంధ్రప్రదేశ్ అన్నిరకాల అభివృద్ధి చెందుతుందని.., ఈ విషయాన్ని ప్రజలంతా గుర్తెరిగి సైకిల్ గుర్తుపై ఓటు వేసి, తమను గెలిపించాలని దగ్గుమళ్ల ప్రసాదరావు అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, లాయర్స్ కాలనీ అసోసియేషన్ సభ్యులు డి.బాబు రెడ్డి, కేశవన్ నాయుడు, చరణకుమార్, శివకుమార్, భాస్కర్ నాయుడు, రామమూర్తి నాయుడు, ఎన్.భూపాల్ పాల్గొన్నారు.



కొత్తపల్లి మిట్టలో ప్రచారం నిర్వహిస్తున్న దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు

ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

వైసిపి డ్రామాలను నమ్మరు: దగ్గుమళ్ళ ప్రసాదరావు

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ నియంతత్వ పోకడలతో విసిగి వేసారి పోయిన ప్రజలు.. మార్పు కోరుకుంటున్నారని ఎన్‌డిఎ కూటమి చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గం, ఎస్ఆర్ పురం మండలం, కొత్తమిట్టపల్లె గ్రామంలో జీడి నెల్లూరు నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి థామస్, టిడిపి నేతలు సూరిరెడ్డి, గురునాథం, యోగి నాయుడు, రిటైర్డ్ ఎస్పీ స్వామి, జయశంకర్ నాయుడు, గుండయ్య, రాజశేఖర్ నాయుడు, సతీష్‌లతో కలిసి ఆయన ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు కొత్తమెట్టుపల్లె గ్రామానికి చేరుకున్న ఉమ్మడి అభ్యర్థులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, థామస్‌కు టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంచుతూ, ఓట్లను అభ్యర్థించారు. అదే సమయంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే జరగబోయే మేళ్ల గురించి కూడా వారు వివరించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి మిట్ట ప్రాంత మహిళలు ఉమ్మడి అభ్యర్థులకు మంగళహారతులతో నీరాజనాలు పలికారు. సైకిల్ గుర్తుకే తమ ఓటు అంటూ నినాదాలు చేశారు. ప్రచార అనంతరం చిత్తూరు టిడిపి ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు మీడియాతో మాట్లాడారు. పోస్టల్ బ్యాలెట్ ట్రెండే.. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కూడా కొనసాగుతుందన్నారు. ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని, ప్రజలను మభ్య పెట్టేందుకు వైసిపి కుయుక్తులు పన్నుతోందని విమర్శించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ రోజున చిత్తూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి చేసిన ప్రదర్శనే ఇందుకు నిదర్శనం అని ఎద్దేవా చేశారు. వైసిపి నేతలు ఎన్ని డ్రామాలాడిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఎన్డీఏ కూటమిని గెలిపించేందుకు ప్రజలు సంసిద్ధమయ్యారని తెలియజేశారు. ప్రజాకోర్టులో వైసిపి కొట్టుకపోవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు సాయి, జీవన్ కుమార్, నవీన్ రెడ్డి, లోకేష్, ప్రేమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్, జిడి నెల్లూరు

స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షణ్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ పలమనేరు డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, నగరి ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమును, జీడి నెల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములను, ఈవీఎంల కమిషనింగ్ ప్రకియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల పోలింగ్ సమయం దగ్గర పడుతోందని అధికారులంతా చురుగ్గా విధులు నిర్వర్తించాలన్నారు. ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గాలలోని స్ట్రాంగ్ రూములలో రూట్ నెంబర్లవారీగా స్టిక్కర్లు పూర్తిగా కల్పించేలా ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూములలో పటిష్టమైన బందోబస్తుతో కూడిన భద్రతా ఏర్పాట్లను కొనసాగించాలని అన్నారు. స్ట్రాంగ్ రూముల కోసం ఇన్చార్జులు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద ఎస్ఎస్‌టి బందాలు మరింత బాధ్యతతో పనిచేయాలన్నారు. ఎస్ఎస్‌టి బందంలో రిజిస్టర్ల నిర్వహణను పగడ్బందీగా నిర్వహించాలని, ప్రతి వాహనం, సమయం నమోదు చేయాలని ఎక్కడా లోపాలు లేకుండా పనిచేయాలని, ఎటువంటి ఇబ్బందులు వచ్చినా సంబంధిత తహశీల్దార్లను సంప్రదించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో బ్యారికేడింగ్ వ్యవస్థను పక్కాగా నిర్వహించాలని పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలన్నారు. కలెక్టర్ వెంట పలమనేరు ఆర్‌డిఓ, ఆర్వో మనోజ్‌రెడ్డి, జీడి నెల్లూరు ఆర్ఓ వెంకటశివ, అధికారులు పాల్గొన్నారు.



గంగాధర నెల్లూరు జెడ్పి హైస్కూల్‌లో
స్ట్రాంగ్ రూములను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ షన్మోహన్

ప్రచారంలో దూసుకుపోతున్న టిక్కీ రాయల్


ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అధికార ప్రతిపక్ష పార్టీలకు ఏమాత్రం తీసిపోకుండా తనదైనశైలిలో ఇండియా ఫోరం అభ్యర్థి టిక్కీ రాయల్ (టికారాం) ఇంటింటా ప్రచారంలో దూసుకుపోతున్నారు. మంగళవారం దుర్గానగర్ కాలనీ, గిరింపేట, బజార్‌వీధి, పగడమాను వీధిలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిక్కి రాయాల్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా ప్రజలకు అబద్ధపు హామీలు ఇచ్చి పెట్రోల్ రూ.65లు, డీజిల్ రూ.45లకు పైగా పెంచేశారని, బ్లాక్ మనీని తీసుకొచ్చి పేదల అకౌంట్లో వేస్తామని చెప్పి మభ్యపెట్టి గద్దెనెక్కి నేడు దేశాన్ని, దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేశాలా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేష్, చందు రాణి, ఉదయ్ కుమార్, మధు కుమార్, సుమంత్, ఇజాక్ బాబు, సురేష్, లోకేష్, ఇక్బాల్ భాష, షణ్ముగం, ప్రవీణ్, విజయ గౌరీ, ధనలక్ష్మి, సుబ్బయ్య, చక్రం చందన, సిపిఐ విజయ గౌరీ పాల్గొన్నారు.



పెద్దిరెడ్డిని రాజకీయ భూస్థాపితం చేయాలి

- మైనార్టీలకు న్యాయం చేస్తాం
- అభివృద్ధి కోసం పొత్తు అవసరం
- మాజీ సీఎంలు బాబు, కిరణ్
- గల్లీ రాజకీయాలు వద్దు మిథున్ రెడ్డి
- టిడిపి నేతలపై కేసులతో గుండె రగులుతోంది

ప్రజాశక్తి -పుంగనూరు: పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ని రాజకీయంగా పుంగనూరు ప్రజల భూస్థాపితం చేయాలని కోరుతూ టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారంలో భాగంగా స్థానిక గోకుల్ సర్కిల్లో మంగళవారం మాజీ సీఎంలు ఇద్దరు బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ టిడిపి అభివృద్ధి వైపు, వైసిపి అవినీతి వైపు పయనిస్తున్న విషయాన్ని ఓటర్లు గుర్తుంచుకోవాలన్నారు. పుంగనూరు ప్రజలకు ఏమాత్రం రోషమున్న పాపాల పెద్దిరెడ్డి రాజకీయంగా భూస్థాపితం చేయాలన్నారు. పుంగనూరు నియోజకవర్గంలో టిడిపి కార్యకర్తలు నాయకులు లెక్కలేనన్ని కేసులు పెట్టారని వారందరికీ అండగా నిలబడేమని ప్రతి ఒక్క దానికి పెద్దిరెడ్డి రుణం తీర్చుకోవాల్సి ఉంటుందని చెప్పారు. తిన్న అవినీతి సొమ్మంతా జూన్ 4 తర్వాత కక్కిస్తామన్నారు. మైనార్టీలకు ఎప్పుడూ టిడిపి ప్రభుత్వం అన్యాయం చేయదని ఎప్పుడూ వారి అండగా ఉంటామని తెలిపారు. మైనార్టీ నాలుగు శాతం పరిరక్షణ కోసం కృషి చేస్తామన్నారు. మోజోన్లకి, హిమాములకు ఆర్థిక సాయం కూడా అందిస్తామన్నారు. ఎన్డీఏ కూటమితో రాష్ట్ర అభివృద్ధి కోసం పొత్తు పెట్టుకున్నామని చెప్పారు. ఎంపీ మిథున్ రెడ్డి ఢిల్లీలో సి ఏ ఏ మద్దతు తెలిపి పార్లమెంట్లో ప్రసంగించి గల్లీలో మాత్రం ఓట్ల కోసం విమర్శించడం తగునా అని ప్రశ్నించారు. పట్టాదారు పాసుపుస్తకంలో రాజముద్ర మాత్రమే ఉండాలని, జగన్ ఫొటో ఎందుకు అవసరమని ప్రజలకు చూపిస్తూ ప్రశ్నించారు. ప్రజలు వద్దని చెప్పడంతో పట్టాదారు పాసు పుస్తకాలు చింపివేశారు. ల్యాండ్ టైటిలింగ్ జీవో కూడా ప్రతులను చించి వేశారు. టిడిపి అధికారంలోకొచ్చిన వెంటనే రాజముద్రన పట్టాదారు పాసుపుస్తకాలు అందిస్తామన్నారు. ల్యాండ్ టైటిలింగ్ జీవోను రద్దు చేస్తామన్నారు. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పెద్దిరెడ్డి నియోజకవర్గ రైతులను నట్టేట ముంచాడని పాల లెక్కలను గణాంకాల్లో తెలిపారు. ల్యాండు, శాండు, ఖనిజం అన్ని రకాల దోపిడీలు చేయడం తప్పితే మరి ఏమీ సాధించింది లేదన్నారు. అంతేకాకుండా టిడిపి పరిపాలనలో ఉన్నప్పుడు తంబళ్లపల్లి పుంగనూరు నియోజక వర్గాలు రోడ్లు నిర్మాణానికి ప్రపోజల్స్ పెడితే వాటిని మంజూరు చేయించుకుని పిఎల్ ఆర్ ప్రాజెక్టు పేరుతో పనులు చేసి దోచుకున్నారు తప్పితే వారు చేసిందేమీ లేదన్నారు. రైతుల దగ్గర దోచుకుంది మాత్రమే అన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ వీటిని గమనించి రాబోవు ఎన్నికల్లో రాజంపేట పార్లమెంటుకు కమలం గుర్తుకు, పుంగనూరు శాసనసభకు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు మాదిరాజు వెంకటరమణ రాజు, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి ప్రదీప్ రాజు, వాల్మీకి సంఘ నాయకుడు,విశ్రాంత డిఎస్పి సుకుమార్ బాబు, మైనార్టీ నాయకుడు సయ్యద్ సుహేల్ బాష సివిరెడ్డి, మాధవరెడ్డి, శ్రీకాంత్, దేశాధి ప్రకాష్, పోలీస్ గిరి, కుమార్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటు

.ప్రజాశక్తి చిత్తూరుఅర్బన్ : మూడవ రోజు పి వి కె యన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటంలో ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం ఆర్ ఓ. పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల తో ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించడంతో మూడవ రోజు మంగళవారం ఉదయం నుండి అత్యవసర సేవలు అందించే వైద్య ఆరోగ్య,పోలీస్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల తో పాటు వీడియో, ఫొటోగ్రాఫర్స్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటర్లు త్వరగా ఓటు హక్కును వినియోగించుకునేలా అవసరమైన ధృవ పత్రాలను పరిశీలన చేసి వేగవంతంగా ఓటింగ్ ప్రక్రియ ను చేయాలని పోలింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఫెసిలిటేషన్ సెంటంలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకొని ఓటర్లకు తాగునీరు మజ్జిగ, స్నాక్స్ తో పాటుగా మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశామని తెలిపారు.

వీరభద్రుని ఆలయంలో అన్నదానం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని త్యాగరాజ వీధిలో కల్యాణ వీరభద్ర స్వామి ఆలయంలో మంగళవారం అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు తుమ్మూరు ముని మోహన్ మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రతి వారం క్రమం తప్పకుండా అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు.

టిడిపి నుండి వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని స్థానిక మున్సిపాలిటీ నాలుగో వార్డు టిడిపి నాయకులు కాంట్రాక్టర్ ఇలంగోవన్ వైసీపీలో కుటుంబ సభ్యులతో సహా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల, క్రీడా శాఖ మంత్రి ఆర్.కె.రోజా సమక్షంలోనే మంగళవారం చేరారు. వారికి మంత్రి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి ఆర్కే రోజా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పరిపాలన, నగరి నియోజకవర్గంలోని ప్రజల సంక్షేమం , అభివృద్ధిపై చూపిస్తున్న ఆదరాభిమానాలను చూసి మంత్రి రోజా నాయకత్వంలో పనిచేసేందుకు వైసీపీలో చేరినట్లు వారు తెలిపారు.

ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి

- ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే అభివృద్ధికి అంకితం
- వైసిపి వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి - వెంకటగిరి రూరల్: మెరుగైన రోడ్లు, రైలు కనెక్టివిటీ, సురక్షిత తాగు నీటి సరఫరా, అందుబాటులోకి మెరుగైన ఆధునిక వైద్య సదుపాయాలు, సుపరిపాలన వంటి వెంకటగిరి ప్రజల ఆకాంక్షల మేరకు తాను రూపొందించిన అభివృద్ధి ప్రణాళిక వంద శాతం అమలయ్యేందుకు కృషి చేస్తానని వెంకటగిరి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన నివాసంలోని ఎన్జేఆర్ భవన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వెంకటగిరి మున్సిపాల్టీ రూరల్ అభివృద్ధి ప్రణాళికను వివరించారు.

ప్రణాళిక ముఖ్య అంశాలు

– మగ్గంతో జీవనోపాధి పొందేవారికి 300 చదరపు అడుగులు అదనంగా ఉన్నా, కరెంటు మగ్గాలతో జీవనోపాధి పొందుతున్న వారికి మరో 150 యూనిట్లు అదనంగా వినియోగించినా ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలకు అర్హులయ్యేలా చేయడం

– గోషా ఆస్పత్రి కాంపౌండ్ లోనే స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మిస్తాం.. అక్కడే కిడ్నీ వ్యాధి గ్రస్తుల కోసం డయాలసిస్ సెంటర్ ఏర్పాటు,

కంప్యూటర్ సంబంధమైన ఉన్నత విద్యను అభ్యసించడానికి అనువైన కాలేజీలను విశ్వోదయ కళాశాల ఆవరణలో ఏర్పాటు, పెట్లూరు వెళ్లే దారిలో రైల్వేగేట్ వద్ద ఫ్లైవోవర్ బ్రిడ్జి నిర్మాణం, సోమశిల– స్వర్ణముఖి లింక్ కెనాల్ను ఫారెస్ట్ క్లియరెన్స్ తెప్పించి పూర్తిచేస్తాం.

– భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బిహెచ్ఐఎల్) సంబంధించి ఖాళీగా వున్న 700 ఎకరాల్లో ఇండస్ట్రియల్ అభివృద్ధి.

ఇప్పటికే అమలైన అభివృద్ధి ప్రణాళిక

– పోలేరమ్మ జాతరకు రాష్ట్ర స్థాయి పండుగ హోదా కల్పన,



వెంకటగిరిలో 110 ఎకరాల్లో అర్బన్ పార్క్ (నగరవనం)

– నియోజకవర్గంలోని 107 సచివాలయాల పరిధిలో రూ.53.50 కోట్లు విలువ చేసే అభివృద్ధి పనులు

– రూ.636 కోట్లతో బిల్లూరుపాడు రిజర్వాయర్ నిర్మాణం.. ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్

వెంకటగిరి విస్తరణకు అవుటర్ రింగ్ రోడ్

ఇవే కాక వెంకటగిరి మోడల్ పట్టణంగా తీర్చిదిద్దేందుకు మరిన్ని అభివృద్ధి పనులు తీసుకువస్తామన్నారు. తమ తల్లిదండ్రులు నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, రాజ్యలక్ష్మమ్మల కృషితో అప్పట్లో జిల్లా కేంద్రంలో సైతం లేని విధంగా పాఠశాల విద్యకు సంబంధించి ఏపీ మోడల్ స్కూల్, గురుకుల పాఠశాల, కేంద్రీయ విద్యాలయం , ఏపీ రెసిడెన్షియల్ కళాశాల వంటి ప్రతిష్టాత్మక విద్య సంస్థలతో పాటు ఐఐహెచ్ టీ ఏర్పాటు చేశారన్నారు. వారి బాటలో అభివృద్ధిని పరుగులు పెట్టించి నేదురుమల్లి కుటుంబం వెంకటగిరి అభివృద్ధికి అంకితం అవుతానని తెలిపారు.

పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి చిత్తూరుఅర్బన్: స్వారత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ పోలీసు స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పని తీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్ లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డులను మంగళవారం క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీసు స్టేషన్ల పరిధులు, భౌగోళిక స్థితిగతులు, క్రిటికల్ పోలింగు స్టేషన్లు, తాజా పరిస్థితులు, తదితర వివరాలను తెలుసుకున్న పెద్దపంజాని పోలిస్ స్టేషన్ను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూపోలీస్ అధికారులు, సిబ్బంది నిష్పక్షపాతంగా ఎలాంటి అలసత్వం లేకుండా ఎన్నికల విధులు నిర్వర్తించాలని, క్షేత్ర స్థాయిలో ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు వద్ద క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని, అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల ట్రబుల్ మాంగర్స్, రౌడీ షీటర్లను వెంటనే బైండోవర్ చేసి, వారి కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాలి. నాన్ బెయిలబుల్ వారెంట్లను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. సాయుధ దళాలతో రూట్ మార్చ్ నిర్వహించి, ప్రజలు వారి ఓటు హక్కు ను స్వేచ్ఛగా నిర్భయంగా వినియోగించుకునేలాగా భరోసాను కల్పించాలన్నారు.

ఈతకు వెళ్లి బాలుడు మృతి

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి): ఈతకు వెళ్లి ఓ బాలుడు మృతి చెందిన సంఘటన చంద్రగిరి మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. చంద్రగిరి మండలం చిన్నరామాపురం చెందిన ప్రవీణ్ (16) తన స్నేహితులు పది మందితో కలిసి మూలపల్లి చెరువుకు ఈత కోసం వెళ్లారు. సరదాగా ఈత కొడుతూ ఆ బాలుడు నీటిలో ఎంత సేపటికి బయటికి రాకపోవడంతో స్థానికులు చెరువు వద్దకు చేరుకుని వెతకడం ప్రారంభించారు. ఈత గాళ్లను పిలిపించి చెరువులో వెతికించి మృతదేహాన్ని బయటికి తీశారు. దీంతో చిన్నరామాపురం విషాద ఛాయలలో అలుముకున్నాయి. మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి శ్రీ వెంకటేశ్వర మెడికల్ కళాశాలకు తరలించారు. చంద్రగిరి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


తహశీల్దారు కార్యాలయంలో వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ఏపీ భూ యజమాన్యం హక్కు చట్టం రద్దుచేయాలి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్(2022) (ఏపీ భూ యజమాని హక్కు చట్టం)ను రద్దు చేయాలని కోరుతూ పుత్తూరు తహశీల్దారు కార్యాలయంలో అధికారులకు టిడిపి నాయకులు మంగళవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పుత్తూరు పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు మాట్లాడుతూ భూ యాజమాన్య హక్కు చట్టంపై ప్రజల ఆస్తులకు రక్షణ కరువైందన్న రైతాంగంలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయన్నారు. ఈ చట్టంను రద్దుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పుత్తూరు పట్టణ అధ్యక్షులు జి జీవ రత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్ఎన్ ధనపాల్, టిఎన్టియుసి చిత్తూరు జిల్లా అధ్యక్షులు రావిళ్ల మాధవ నాయుడు, రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ డీజీ ధనపాల్, ఐటిడిపి కో ఆర్డినేటర్ యం ఈశ్వర్ యాదవ్, తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ హమీద్ బాష, పుత్తూరు ఎస్టీ సెల్ అధ్యక్షులు హేమాద్రి, 20వ వార్డు అధ్యక్షులు వినోద్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ముమ్మర ప్రచారం

ప్రజాశక్తి -శాంతిపురం: ఇండియా ఫోరం తరపున కుప్పం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేస్తున్న ఆవుల గోవిందరాజులు(గోపి)ని గెలిపించాలని కోరుతూ మంగళవారం మండలంలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. మండలంలోని కేంచనబల్ల, సింగసముద్రం, పచ్చారుమాకులపల్లి, 89పెద్దురు, తండా, వీర్ణమల తదితర గ్రామాలలో గడప గడపకు తిరిగి హస్తం గుర్తుకు ఓట్లు వేసి అవుల గోపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాంగ్రెస్ విజయానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

పోలింగ్ కేంద్రాన్ని బిఎల్ఏలు పరిశీలించాలి

ప్రజాశక్తి -చిత్తూరుఅర్బన్ : ప్రతి పోలింగ్ కేంద్రాన్ని మళ్ళీ ఒక్కసారి బి యల్ ఓ లు పరిశీలించాలని జిల్లా జాయింట్ కలెక్టర్, చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటన్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు పేర్కొన్నారు.మంగళవారం సాయంత్రం స్థానిక పి వి కె యన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నగర పాలక సంస్థ కమిషనర్, ఏ ఆర్ ఓ.డాక్టర్ జె.అరుణ తో కలసి పోలింగ్ రోజు బి యల్ ఓ లు నిర్వహించవలసిన విదులపై బి యల్ ఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ పోలింగ్ రోజున బి యల్ ఓ లు చాలా కీలకమని, బి యల్ ఓ లు బాధ్యతతో విధులు నిర్వహించాలన్నారు. బి యల్ ఓ లు మళ్ళీ ఒక్కసారి మీ పరిధిలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించాలని, పోలింగ్ రోజు నాటికి పోలింగ్ కేంద్రం లో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, ఇంటర్నెట్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఇప్పటికే ఓటర్లకు ఓటర్ స్లిప్పులు పంపిణీ పూర్తి చేశారని, ఓటర్ స్లిపులు మాకు చేరలేదని ఎవ్వరైనా మా దష్టి తెస్తే సంబందితా బి యల్ ఓ పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అసెంబ్లీ నియోజకవర్గం కు సంబంధించి ఓటర్ జాబితా ప్రకారంగా మరణించిన వారివి,డబ్బుల్ ఎంట్రీలకు సంబంధించి పురుషులు, స్త్రీ లు,థర్డ్ జండర్స్ జాబితా తయ్యారు చేయాలన్నారు.